నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 15 ఏప్రిల్ 2024 | 14 పేజీలు

### పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు
# ప్రజలకు అన్యాయం చేశారు

- రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై మంత్రి నిరసన దీక్ష

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్, బీజేపి ప్రభుత్వాలు ప్రజలకు అన్యాయం చేశారని రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.పది సంవత్సరాలు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయంపై, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిరసన దీక్ష చేపట్టడం (మిగతా 2లో)




# ప్రయాణానికి కష్టాలు

**సూర్య, రాయికల్**

- నిలువ నీడ కరువు.. మల మూత్రాదులకు నెలవలేదు
- అధ్వానంగా రాయికల్ బస్టాండ్,
- పట్టించుకోని పాలకులు అధికారులు

2 లో..



# నిబంధనలకు నీళ్లు..

- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వాటర్ ప్లాంట్‌లు
- అపరిశుభ్రత క్యాన్ లలో సరఫరా
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణం తోపాటు మండ లంలోని ఆయా గ్రామాలలో మిన రల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటు ఇష్టారా జ్యంగా జరుగుతుంది. వేసవి రాగానే మినరల్ వాటర్ వ్యాపారంపెద్ద వ్యాపారంగా మారింది. మినరల్ వాటర్ ప్లాంట్లకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడుతు న్నారు. కోరుట్ల పట్టణంలోని మినరల్ వాటర్ ప్లాంట్లతో పాటు ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీల పై మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాలతో ఇటీవల సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందిచే దాడులు నిర్వహించారు. కొన్నింటికి మాత్రమే ఐ ఎస్ ఐ అనుమతులు ఉండగా అనుమతులు లేని మినరల్ వాటర్ ప్లాంట్‌లు, ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ లకు తూతూ మంత్రంగా జరిమానా లను విధించారు. ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా మినరల్ వాటర్ వ్యాపారం నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ నిత్యం పట్టణంలో లక్షల రూపాయల నీళ్ల వ్యాపారం జరుగుతున్న అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకుతావిస్తోంది.



2 లో..

# అక్రమ వడ్డీ వ్యాపారి ఇంటిపై పోలీసుల దాడి..

**సూర్య మెట్‌పల్లి:-**

- కిలోన్నర బంగారం, 7 లక్షల నగదు స్వాధీనం...
- నలుగురి పై కేసు నమోదు..

2 లో..



# పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరత

- క్రైమ్ ఎక్కువ ఖాకీలు తక్కువ - వంద (100) డయల్‌కి అందేనా..?
- ఫిర్యాదులపై దర్యాప్తులెలా..?

2 లో..

**సూర్య మల్లాపూర్**



మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. దీంతో ప్రజల సమస్యలపై స్పందన ఆల స్యం అవుతుంది. స్టేషన్ లో ఎస్ఐ, ఇద్దరు ఏఎస్ఐ లు, నలుగురు హెడ్ కానిస్టేబుల్, 21మంది కానిస్టే బుల్ లు ఇలా మొత్తంగా 28మంది వుండాల్సింది కాని అటాచ్డ్ లో కొందరు, ఇటీవల ముగ్గురు కానిస్టేబుల్ లతో సహా ఒక హెడ్ కానిస్టేబుల్ లు సస్పెండ్ అయ్యారు. దింతో ప్రస్తుతం తొమ్మిది మంది విధుల్లో వున్నారు. ఇందులోను కోర్టు డ్యూటిలో ఒకరు, రైటర్ ఒకరు, ఎఫ్ఎస్టి టీం లో ఒకరు వుండటంతో అరకొర సిబ్బందితో స్టేషన్ ను నెట్టుకొస్తున్నారు.

# ప్రయాణానికి కష్టాలు



**సూర్య, రాయికల్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సర్వీసులను ఉచితం చేసినప్పటికీ,ప్రయాణికుల సమస్యలు మాత్రం పాలకులు,అధికారులు పట్టించుకోవడం లేదు. మండుటెండకు ఉందామంటే నిలువ నీడ లేక,అత్యవసరమైతే మలమూత్రాలకు వెళ్లాలంటే సరైన మరుగుదొడ్లు లేక ప్రయాణికుల పాట్లు పడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. దీనికి తార్కానమే రాయికల్ బస్టాండ్. రాయికల్ మున్సిపల్ పట్టణంతోపాటు, మండలంలో 32 గ్రామాలు ఉండగా దాదాపు 65 వేల పైగా జనాభా ఉంటుంది. మీరందరికి బస్సు ప్రయా ణం చేయాలంటే రాయికల్ బస్టాండ్ దిక్కు. వీరితోపాటు రాయికల్ పట్టణం నకుమల్లాపూర్, ఖానాపూర్,కోరుట్ల, మేడిపల్లి మండలాలకు సరిహద్దు మండలంగా అలాగే వ్యాపార వాణిజ్య సంస్థలకు నెలవుగా ఉండి నిత్యం బస్టాండు ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది.కాగా వేసవి కాలం సమీపించి రోజులు గడుస్తున్న,కనీస నీడను ఏర్పాటు చేయడంలో పాలకులు అధికారులు విఫలం అవ్వడంతో, భగభగ మండే ఎండ తీవ్రతకు ప్రయాణికుల పాట్లు అన్ని ఇన్ని కావు. ప్రయాణికులు నిలుచునేందుకు నిలువ నీడ లేకపోవడంతో, సమీపంలోని బస్టాండ్ దుకాణాల ముందు గల నీడలో నిలుచుంటే,షాప్ యజమానులు అవమానానికి గురి చేస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గంటల తరబడి ఎండలో నిలబడి చాలామంది ప్రయాణి కులు స్పృహ తప్పి పడిపోయిన సంఘటనలు సైతం ఉన్నాయి.గతంలో మున్సిపల్,ఆర్టీసీ అధికారుల సమన్వయంతో స్వచ్ఛంద సంస్థల సహకారంతో బస్టాండ్ లో ప్రయాణికులకు నీడను కల్పించేందుకు తాత్కాలికంగా గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం అధికార పాలక వర్గాలు పట్టించుకోకపోవడం, స్వచ్ఛంద యువజన సంఘాల సభ్యులకు అవగాహన కల్పించకపోవ డంతో రాయికల్ బస్టాండులో ప్రయాణికులకి అగచాట్లు తప్పడం లేదు.

## కంపు కొడుతున్న మరుగుదొడ్లు, ప్రయాణికుల అగచాట్లు..

రాయికల్ బస్టాండ్ లో ప్రయాణికులకు ప్రజలకు అనువైన మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పిల్లలు,మహిళల ఆవేదన అంతా ఇంతా కాదు.అత్యవసరమై మలమూత్రాధులకు వెళ్లాలంటే పాత మున్సిపల్ పక్కన గల మరుగుదొడ్లే ప్రయాణికులకు గతి. కానీ ఇట్టి మరుగుదొడ్లు శుభ్రం చేయకపోవడంతో కంపు కొడుతున్నాయి. అత్యవసరమై మరుగుదొడ్లకు వెళ్లాలంటే పిల్లలు,మహిళలు ఎటు వెళ్ళాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రద్దీతో ఉండే బస్టాండులో మరుగుదొడ్ల ఏర్పాటుతోపాటు పర్యవేక్షణ చేయాల్సిన అధికార పాలకులు, తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో మరుగుదొడ్లు చెత్తాచెదారం,మలమూత్రాదులతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతూ నిరుపయోగంగా తయారయ్యాయి. మరుగుదొడ్లను నిత్యం శుభ్రం చేయాల్సిన సిబ్బంది తమకేమీ పట్టణ వ్యవహరించడం, అధికారుల పర్యవేక్షణ లోపించడంతో పట్టణ ప్రజలకు,ప్రయాణికులకు మరుగుదొడ్ల బాధ తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు, ఆర్టీసీ అధికారులు స్పందించి రాయికల్ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం తక్షణమే తాత్కాలిక ఉపశమనం కోసం గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలని, అలాగే నిరుపయోగంగా మారిన మరుగుదొడ్లను ప్రయాణికులకు పట్టణ ప్రజలకు ఉపయోగపడేలా, వెంటనే శుభ్రం చేయించి ప్రజల మరుగుదొడ్ల బాధలు తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్, బీజేపి

# ప్రభుత్వాలు ప్రజలకు అన్యాయం చేశారు

**(మొదటి పేజి తరువాయి)**

జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ దీక్ష చేపట్టడం జరిగిందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ కాంగ్రెస్ గ్యారంటీ ల గురించి అడుగుతున్నారు, మేము అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయింది. మీరు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలు ప్రజలకు తెలవడానికి ఈ దీక్ష చేస్తున్ననని అన్నారు.బిజెపి వారు అధికారంలోకి వస్తే నల్లధనాన్ని బయటకు తీసుకువచ్చి, 15 లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పి జమ చేయకుండా ప్రజలను మోసం చేసింద్రు, దేశంలో రైతులకు పెన్షన్ ఇస్తామన్నారు..రైతులకు సంబంధించి నల్ల చట్టాలను తీసుకువస్తా అని చెప్పి ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు దీక్ష చేస్తే 1000 మంది రైతులు చనిపోతే స్పందించని వారు ఈరోజు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. శ్రీరాముడు పేరుతో ఇంటింటికి అక్షింతలు పంచుతూ దేవుడి పేరుతో ఓట్లు అడిగి రాజకీయం చేయడం ఎంతవరకు సబబు.కాంగ్రెస్ పార్టీ త్యాగాల పార్టీ దేశ ఐక్యత కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిన్రు మీరేం చేసింద్రు చెప్పండి అని ప్రశ్నించారు. ఈ నిరసన దీక్షలో మానకొండూరు శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్ప దండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ ,కోడూరు సత్యనా రాయణ గౌడ్, జిల్లా ఇన్చార్జి నరసింహా రెడ్డి, పురుమల్ల శ్రీనివాస్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఒడితల్ల ప్రణవ్ వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, పులి ఆంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, పడాల రాహుల్ మునిగంటి అనిల్ నాయక్ ,లింగంపల్లి బాబు ,ఆకారపు భాస ్కర్ రెడ్డి ,సంగీతం శ్రీనివాస్ ,ఎం రాజేందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు నీళ్లు..

**వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు నిబంధనలు ఇవే...**

వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నిర్దేశించిన ప్రమాణాలు పాటించాల్సి ఉంటుంది. మినరల్ వాటర్ ప్లాంట్ ల ఏర్పాటుకు పలు శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. మొదటగా పరిశ్రమల శాఖ, ఫుడ్ సెక్యూరిటీ, విద్యుత్ శాఖ, మున్సిపల్ లేదా సంబంధిత గ్రామ, మండల అధికారుల అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఐ ఎస్ ఐ గ్రౌండ్ పొల్యూషన్ శాఖ ఇలా మొత్తం ఆరు అనుమతులు పొందాల్సి ఉంటుంది. అదేవిధంగా నీటిని డబ్బాలలో నింపేముందు డబ్బాలను శుభ్రం చేయాలి. శుభ్రం చేసేటప్పుడు ఫ్రీజర్ ఫీల్డ్ తో నీటిలో ఎలాంటి మలినాలు లేవని నిర్ధారణ అయ్యేంతవరకు ప్రతి రెండు నిమిషాలకు ఒకసారి నీటిని పరీక్షించాలి. మలినాలు, బ్యాక్టీరియా లేకుండా శుద్ధి చేసే మెమరీ యాలను వాడాలి. నీటిలో ఫ్లోరిట్ శాతం 1.0 మిల్లీగ్రాముల్లోపు ఉండేలా చూసుకోవాలి. కొందరు వ్యాపార దృక్పథంతోనే తక్కువ ఖర్చుతో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. క్యాన్లలో నీటిని సరఫరా చేయడమే కాకుండా ప్యాకెట్లను నింపి అమ్ముతున్నారు. ప్యాకెట్ల లో నింపి నీరు ఐదారు గంటలకు మించి వాడితే ప్రమాదమని తెలిసినా రెండు మూడు రోజులపాటు నిల్వ ఉంచి అమ్మకాలు చేస్తున్నారు. పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తూ ఐదు శాఖల అనుమతి తప్పనిసరి అయిన అదేమీ పట్టనట్లుగా ఇష్టారాజ్యంగా వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు.

**వేసవికాలంలో లక్షల్లో వ్యాపారం.....**

వాటర్ ప్లాంట్ లో యజమానులు వేసవికాలంలో కేవలం నీళ్ల ద్వారానే లక్షల వ్యాపారం చేస్తున్నారు.నిత్యం లక్షలాది లీటర్ల నీటిని ప్రజలు వినియోగిస్తు మినరల్ వాటర్ వైపు ముగ్గు చూపుతున్నారు.

**పట్టించుకోని సంబంధిత అధికారులు...**

అనుమతులు లేకున్నా వాటర్ ప్లాంట్ల ఏర్పాటు యదేచ్చగా కొనసాగుతున్న అధికారులు మాత్రం వాటి వైపు కన్నెత్తి చూడడం లేదు నిబంధనలు పాటించకుండా నీళ్ల వ్యాపారం చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం పట్టణంతో పాటు గ్రామస్థాయిలలో రాజకీయ నేతల ఒత్తిళ్లు నెలనెలా తాయిలాలు అందుకుంటున్నా అధికారులు ఇవేమీ పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు . వేసవి రాగానే వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నెలనెలా మామూలు అందజేయడం వల్లే అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. తనిఖీలు చేయాల్సిన శాఖల అధికారులు సైతం గమ్మున ఉంటున్నారంటే మామూలు ఏ స్థాయిలో అందుతున్నాయో అర్థం అవుతుంది. జిల్లా స్థాయి కమిటీ అనుమతితో ప్లాంట్లను ఏర్పాటు చేయాల్సి ఉండగా గల్లి స్థాయిలోనే వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఎంతైనా ఉందని బ్యాక్టీరియా వృద్ధి చెంది గొంతు నొప్పి, కలరా ఇతర వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అనుమతి లేని వాటర్ ప్లాంట్లపై దృష్టి పెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ వడ్డీ వ్యాపారి ఇంటిపై పోలీసుల దాడి....

**సూర్య మెట్‌పల్లి:-**

జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో, సీఐ నవీన్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం పట్టణంలో ఏకధాటిగా అక్రమ వడ్డీ వ్యాపారుల ఇండ్ల పై దాడులు నిర్వహించి, నగదు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేశారు. అయితే పోలీసుల దాడుల నేపథ్యంలో. కట్కం రమేశ్ ఇంట్లో సోదాలకు వెళ్లగా అతను పోలీసులను అడ్డుకొని, వాగ్వాదానికి దిగాడు. ఒక దశలో కుటుంబ సభ్యులు ఆత్మహత్య చేసుకుంటామని పోలీసులను బెదిరించారు. అయినప్పటికీ పోలీసులు రమేశ్ ఇంట్లోకి వెళ్లి, తనిఖీలు చేపట్టారు. బంగారం తాకట్టు పెట్టుకొని, అప్పులు ఇచ్చే ఇతను గతంలో పోలీసులకు పట్టుబడ్డాడు. ఆ సమయంలో అతని వద్ద నుంచి పెద్ద ఎత్తున బంగారం స్వాధీనం చేసుకున్నారు. అదే అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తూ. బంగారం తాకట్టు పెట్టుకుంటున్నడనే సమచారం తో పోలీసులు దాడులు కొనసాగించగా ఒక కిలో 506 గ్రాముల బంగారం ( సుమారు తొంబై లక్షల విలువ), 7 లక్షల రూపాయల నగదు, 13 రిసిప్ట్ బుక్కులు స్వాధీనం చేసుకుని. కట్కం బ్రదర్స్ పేరుతో అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న కట్కం ప్రకాష్,కట్కం రమేష్, కట్కం శివ, కట్కం కార్తీక్ ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరత

**క్రైమ్ ఎక్కువ ఖాకీలు తక్కువ**

గడిచిన రెండు వారాల్లోనే మండల కేంద్రంలో హత్య, కిడ్నాప్, ఎస్సీ ఎస్టీ కేసు, అక్రమ ఇసుక రవాణా, గతంలో గంజాయి పట్టివేత, ఇలా వివిధ కోణాల్లో 14క్రైమ్ లు నమోదు కావడంతో అరకొరగా వున్న సిబ్బందికి విధి నిర్వహణ రోజుకో సవాల్ గా మారుతుంది. దింతో స్టేషను కు వచ్చే ఫిర్యాదు ల పై సకాలంలో స్పందించలేక సతమతమవుతున్న తీరు ప్రజలకు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

**100 డయల్ కు అందేనా**

స్టేషన్ పరిధిలో మండల వ్యాప్తంగా 23 గ్రామపంచాయతీలు, ఒటరు జాబితా ప్రకారం 40,500లకు పైగా జనాభా కలిగిన పోలీస్ స్టేషన్ కు 24గంటల్లో ఎప్పుడూ మోగుతుందో తెలియని 100డయల్ ఫిర్యాదు లపై సకాలంలో పోలిసులు సంఘటన స్థలానికి చేరుకోలేక పోతున్నారు. దింతో శాంతి భద్రతల సమస్యలు అదుపులోకి తీసుకురాలేకపోవడంతో క్రైమ్ రేటు పెరుగుతుంది అనడంలో సందేహమే లేదు.

**ఫిర్యాదులపై దర్యాప్తులెలా..**

ప్రతిరోజు పదుల సంఖ్యలో స్టేషన్ కు ఫిర్యాదులు రావడం వాటిని సకాలంలో పరిష్కరించకపోవడంతో పోలీసు సేవలపై మండల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు చేసిన వెంటనే సకాలంలో ఘటనా స్థలాలకు వెళ్లి ప్రత్యక్ష సాక్షులను విచారించడం, ఘటన స్థలాన్ని పరిశీలించడం లాంటివి ఆలస్యం కావడంతో న్యాయం కోసం వస్తున్న ఫిర్యాదు దారులు రోజంతా స్టేషన్ బయటే ఎదురుచూడల్సి వస్తుందని. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సరిపడా సిబ్బందిని నియమించాలని నేర నియంత్రణకు కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు కరీంనగర్ లో ఘనంగా జరిగాయి. 33వ డివిజన్ భగత్ నగర్ ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకల్లో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక అయ్యప్ప టెంపుల్ చంచాగడ్డ సమీపంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... స్వతంత్ర భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛ స్వాతంత్రాల మధ్య జీవించాలని గొప్ప గ్రంథమైన భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయులన్నారు. ఇలాంటి మహనీయులు దేశం కోసం చేసిన సేవలను నేటి సమాజం స్మరించుకోవాలి అన్నారు. దేశం కోసం కృషి చేసిన మహనీయుల జయంతి వర్ధంతి వేడుకలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన గొప్ప నాయకులని అన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి ఆనాడే ప్రభుత్వం భారతరత్న అవార్డును ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాలకు ఒక స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని సమాజానికి తెలియకుండా చేసింది బిజెపి కాంగ్రెస్ పార్టీలే

**- అంబేద్కర్ అంటే ఒక్క వర్గానికి చెందిన వాడని చిత్రీకరించిండ్లు**

**- రాజ్యాంగాన్ని అనుసరించే తెలంగాణ సాధించుకున్న చరిత్ర మనదే - జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

**సూర్య, మంథని**



దేశంలో రాష్ట్రంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రాజ్యంగం అంటే సమాజా నికి తెలియకుండా చేశారని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్బంగా మంథనిలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల మాసోత్సవాల సందర్బంగా అంబేద్కర్ జయం తిని కొంత మంది సంతోషంతో జరుపుకుంటే మరికొందరు బాధతో జరుపు కుంటున్నారని ఆయన అన్నారు. అనేక ఏండ్లు పాలించిన బీజేపీ, కాంగ్రెస్‌లు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అనేక విధాలుగా అవమానించారని, ఇబ్బందులకు గురి చేశారని ఆయన వివరించారు. అంబేద్కర్ అంటే ఒక్క వర్గానికి చెందిన వారని చిత్రీకరించి విడదీసి పరిపాలన చేశారని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యంగం అనుసరించే తెలంగాణ సాధించుకున్న చరిత్ర మనదని, మనం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహ నీయుల జయంతి వర్థంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగిందని, ఈనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మహనీయుల జయంతి, వర్థంతిలు ఎలా జరుపుకుంటారోనని ప్రజలు చర్చించుకుంటు న్నారని అన్నారు. ఆనాడు మంథని ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఆంక్షల నడుమ జరిగిందని, అప్పటి ఎంపీ సుగుణకుమారి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ప్రారంబోత్స వానికి ఆమెను అడ్డుకున్నారని, 144సెక్షన్ నడుమ ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహనీయుల విగ్రహాలు కనుబడుతాయా లేకఇంకా ఎవరి విగ్రహాలను ఆవిష్కరిస్తారనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. పదేండ్ల పాటు మహనీయుల విగ్రహాలు, చరిత్రను చర్చించుకున్న ఈ నియోజకవర్గంలో ఒక నీచమైన చరిత్రను చెప్పే ప్రయత్నాలు చేస్తారని, అంబేద్కర్ వారసులు, మహనీయుల వారసులు గమనిం చాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాడు అంబేద్కర్ నుంచి ఈనాటి వరకు జరుగుతున్న అవమా నాలను మర్చి పోవద్దని, సమాజం మర్చిపోతే తట్టి లేపి చైతన్యం చేస్తామన్నారు. కిందవర్గాలకు రాజ్యాధి కారం వస్తేనే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని ఆనాడు అంబేద్కర్ చెప్పినట్లుగా ఈ ప్రాంత ంలోని బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం వచ్చే వరకు అంబేద్కర్ స్పూర్తితో ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ మండల కమిటీ ఎన్నిక

**సూర్య, వీణవంక**



వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ మండల కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నిక చేశారు. మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మండల నూతన కమిటీని ఎన్నుకొని, ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవ అధ్యక్షులుగా శివరాములు, పాపన్న, కోటేశ్వర్, మండల అధ్యక్షుడిగా రామిడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కాసనగొట్టు కరుణాకర్, కోశాధికారిగా అల్లెంకి రమేష్, ఉపాధ్యక్షులుగా పల్లెర్ల కిరణ్, చిట్టిమల్ల హరిబాబు, సహాయ కార్యదర్శిగా నూక రమేష్, తాటిమల్ల శ్రీనివాస్, సలహాదారులు గా సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, జిల్లా అధ్యక్షులు చంద రాజు, ప్రధాన కార్యదర్శి శివనాదుని శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు తాటికొండ రాజన్న, స్థానిక నాయకులు శేఖర్, సాంబమూర్తి, నాగన్న, పున్నం చందర్, కుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మిత్రుల చేయూత

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇప్పలపల్లి రవీందర్ కుటుం బానికి ఆదివారం శ్రీ విద్యేశ్వర ఆర్ఎం పి, పిఎంపి అసోసియేషన్ సభ్యులు రెండు క్వింటాల బియ్యం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కందగట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల సదానందం, కన్నబోయిన తిరుపతి, రవీందర్, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, రమేష్, రమణ చారి, గని, రాజు, కార్తీక్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హిందువుల ఆరాధ్య భగవంతుడైన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలను ఘనంగా ప్రజలు నిర్వహించుకోవాలని హుజురాబాద్ విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కంకణాల రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండల సమావేశం కనుకులగిద్ద గ్రామంలో వి.హెచ్.పి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకొని ప్రతి గ్రామంలోని రామోత్సవాలు జరపాలని, ప్రతి ఇంటిపై కాషాయ ధ్వజం ఎగరాలనే లక్ష్యం పెట్టుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ మండల కార్యదర్శి బాషబోయిన చంద్రయ్య, ధర్మ ప్రసాద్, మండల ప్రముఖులు ఎలగందుల ప్రభాకర్, విశ్వహిందూ పరిషత్ గ్రామ శాఖ అధ్యక్షులు కురిమిళ్ళ రాజు, కార్యకర్తలు గణేష్, వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాతకు జయంతి వేడుకలు



**సూర్య, తిమ్మాపూర్**

భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్నా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్బంగా అల్గునూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి న మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి సందర్బంగా వారి విగ్రహానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి డిసిసి కార్యదర్శి రోళ్ళ సతీష్ ఘనంగా నివాళులర్పించిన్నారు.



## వైభవంగా కుంకుమ పూజ, హెూమాదులు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కనపర్తి గ్రామంలో గత రెండు రోజుల నుండి పురాతన శివాలయ పునరుద్ధరణ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్ర మాల్లో భాగంగా ఆదివారం మహిళలతో వైభవంగా కుంకుమ పూజ, ఉత్సవ విగ్రహాలకు ధాన్య, ఫల, పుష్పాది వాసాలు, హమధులు నిర్వహించగా మహిళ శక్తి ఉప్పొంగి తరలినట్లుగా ఆలయానికి వచ్చి ఎంతో నిష్టగా మహిళలు పూజలు చేశారు. మల్లన్న గుడి ధ్వజస్తంభ పూజ, హెూమాదులు శ్రీ గౌడ జగదీశ్వరి శర్మ, గ్రామస్తుల సహకారంతో మహాకళ వంశస్థులు ఎంతో ఆధ్యాత్మికంగా వైభవంగా నిర్వహించారు.

## చలివేంద్రంతో తీరుతున్న దాహార్తి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని అంబే ద్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన చలివేం ద్రం ప్రజలకు వేసవిలో దాహార్తిని తీరుస్తుంది. చలివేంద్రం బస్ స్టాండ్ ఏరియా సెంటర్ లో ఉండ డం వల్ల హుజురాబాద్ వచ్చే ప్రయాణికులతో పాటు హుజురాబాద్ ప్రజలకు కూడా అందుబాటులో ఉంది. మున్సిపల్ ఆధ్వర్యంలో వేసవి దృష్ట్యా మరిన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబెడ్కర్ జయంతి

**సూర్య, చొప్పదండి**



రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబెడ్కర్ జయంతి వేడుకలు అంబెడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా స్థానిక అంబెడ్కర్ చౌరస్తాలో అంబెడ్కర్ విగ్రహానికి అతిథులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ బూమారెడ్డి, ఎంపీపీ చిలుక రవీందర్, వక్తలు మాట్లాడుతూ అంబెడ్కర్ భరత రాజ్యాంగాన్ని రచించడమే కాకుండా ప్రపంచ మేధావిగా ప్రఖ్యాతి గాంచారని కొనియాడారు. అంబెడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబెడ్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షులు కడారి గంగరాజు,గొల్లపెల్లి మోహన్, సముద్రాల అంజయ్య,కళ్లేపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఏసిపి సమీక్ష

**సూర్య, ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వా మి బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుండి 27 వరకు జరగనున్న నేపథ్య ంలో హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి అధికారులతో ఆదివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మోక్షా రాముడిగా పవళించి నిత్యం ఉత్తరముక దర్శనముతో భక్తకోటిని అనుగ్రహిస్తున్న ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి బాహ్య మందిర ప్రవేశం ద్వారా బ్రహ్మోత్సవాలు ప్రారంభమై ఈనెల 27వ తేదీ సప్తవర్ణాల ఏకాంత సేవతో ముగియను న్నాయి. అత్యంత వైభవంగా జరిగే ఈ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ ఈవో సుధాకర్ , సిఐ కిషోర్, ఎస్సై రాజకుమార్ లతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల సుధాకర్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆల్ అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహనీయులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం మండల అధ్యక్షులు పారు నంది జలపతి మాట్లాడుతూ సమాజంలో అంటరానితనాన్ని వ్యతిరే కిస్తూ, దళితులు, బహుజనులు, మహిళలు,కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అలుపెరు గని కృషి చేసిన మహనీయుదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల సీనియర్ నాయకులు బోయిని కొమురయ్య, గూడ కమలాకర్,కనుకం రాములు, మాతంగి లక్ష్మణ్, మేడి అంజయ్య, మీసాల అంజయ్య, ఎల్కపెల్లి సంపత్, కన్నం నర్సయ్య, అలువాల శంకర్,బొర్రా రావన్న, కవ్వంపల్లి పద్మ,కన్నం లక్ష్మణ్, మల్లేష్, కోయాడ మురళి, రాచమల్ల ప్రసాద్, బొయిని తిరుపతి, బోయిని సంపత్, అలువాల సంపత్, తాటిపెల్లి సంపత్, అసంపెల్లి అశోక్, గాజా సాగర్,కళ్లెం బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారత రాజ్యాంగ నిర్మాత, భారతర త్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకుని నగరంలోని కోర్టు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ అధ్యక్షుడు కుల్దీప్ వర్మ, బిఆర్ఎస్ పార్టీ 55 వ డివిజన్ అధ్యక్షుడు చేతి చంద్రశేఖర్, లోనే నాగరాజు పాల్గొన్నారు.



సూర్య

www.suryaa.com

జగిత్యాల

సోమవారం 15 ఏప్రిల్ 2024 4


# కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**సూర్య -కోరుట్ల**

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం కోరుట్ల పట్టణములోని బస్టాండ్ చౌరస్తాలోరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందాడని .సమాజంలో కుల వివక్ష రచించి ప్రతి ఒక్కరు సమానంగా ఉండేందుకు నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు .ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు .సంస్కరణలకు ఆధ్యుడని భీమ్ రావు రాంజీ అంబేద్కర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్గా సుపరిచితుడని 1891 ఏప్రిల్ 14 1956



డిసెంబర్ 6 ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేత సంఘసంస్కర్త అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారనిస్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి గా పని చేశారని ఇతను కులంబియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ లండన్ విశ్వవిద్యాలయం నుండి డీఎస్సీ డాక్టర్ పట్టాలని పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించారన్నారు. న్యాయ సామాజిక ఆర్థిక శాస్త్రంలో పరిశోధనలు చేశారని మొదట్లో న్యాయవాదిగా అధ్యాపకుడిగా ఆర్థికవేత్తగా పని చేశాడన్నారు. తర్వాత భారతదేశ స్వాతంత్రం పత్రికల ప్రచురణ దళిత సామాజిక రాజకీయ హక్కులు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడన్నారు. 1956లో బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మతమార్పిడి చేసుకున్నారు. భారత రాజ్యాంగ రూపకల్ప డాక్టర్ బాబాసాహెబ్ అని కొనియాడారు .అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి ,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయిం, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం ,మోర్తాడ్ లక్ష్మీనారాయణ ,బలిజ పద్మ రాజారెడ్డి ,గంధం గంగాధర్, అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, రాస భూమయ్య, పేట భాస్కర్, పసుల కృష్ణ ప్రసాద్ ,బలిజ రాజారెడ్డి, ఎంబెరి సత్యనారాయణ, మ్యాకల నర్సయ్య, చెట్లపల్లి రంజిత్ ,చిట్యాల లక్ష్మీనారాయణ, శ్రీరాముల అమరేందర్ ,కొంతం నవీన్, నేమూరి భూమయ్య ,అయిండ్ల గణేష్ ,తునికి సాయి, బలిజ శివ ,చిట్యాల అశోక్ , తెడ్డు విజయ్ ,కండ్లె నరేష్ ,గొల్లపల్లి ఎల్లయ్య ,చిట్యాల సందీప్, ధనని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం

**- కోరుట్లఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**సూర్య -కోరుట్ల**



సమాజంలో సమానత్వం రావాలంటే రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఆదివారం పట్టణంతో పాటు మండలంలోని మాదాపూర్, పైడిమడుగు, కల్లూరు, ఐలాపూర్ గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం దళిత, గిరిజన వర్గాల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అవన్నీ కూడా అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవేనని అన్నారు. సమాజంలో సమానత్వం రావాలి అంటే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలంతా కలిసి అంబేద్కర్ ఆలోచన కోసం ఆయన ఆశయాల కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా కలిసి ముందుకు సాగుదాం అని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ తోట నారాయణ, జెడ్ పి టి సి దారిశెట్టి లావణ్య రాజేష్, జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావు, మాజీ సర్పంచులు పిడుగు రాధా సందయ్య, వనతడుపుల అంజయ్య, దమ్మ బీమా రెడ్డి, ఎంపీటీసీలు ,సింగిల్ విండో అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య మేడిపల్లి /బీమారం**



మండలంలోని వెంకట్రావుపేట్ గ్రామంలో ఆదివారం రోజు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువజన సంఘాలు, కుల సంఘాలు, గ్రామ పెద్దమనుషులు,మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించగా ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంత కుమారి బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు ముస్కు నిశాంత్ రెడ్డి, గ్రంధాలయ మాజీ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసాపురం రవీందర్, మండల అధ్యక్షులు మద్దెల గోవర్ధన్, మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సూరమల సతీష్, మధుసూదన్, మల్లేశం, విజయ్, శ్రీధర్ దళిత సంఘల, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతీ ఒక్కరు ముందుకు రావాలి

**- మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాష**

**సూర్య మెట్‌పల్లిం**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుండాలని మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాష అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ పార్కులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ ఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందారన్నారు. సమాజంలో కుల వివక్ష నశించి ప్రతి ఒక్కరూ సమానంగా ఉండేందుకు నిరంతరం కృషి చేశారన్నారు. అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ముందు ఉండాలని కోరారు.

## ప్రభుత్వ సలహాదారుకు డిసిసి సభ్యుడి సన్మానం

**సూర్య - కథలాపూర్**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని ఆదివారం డిసిసి సభ్యుడు చెదలు సత్యనారాయణ శాలువతో సన్మానించారు. హైదారాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సంస్థ గత నిర్మాణం పై పలు సూచనలు చేసి, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టి అభ్యర్థులను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరినట్లు చెప్పారు.

## పరామర్శ

**సూర్య మేడిపల్లి**



మండలంలోని దమ్మన్న పేట్ గ్రామానికి చెందిన నిమ్మ రాజశేఖర్ ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం రోజు బాధిత కుటుంబాన్ని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దమ్మన్నపేట కు వచ్చి పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంభానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి,మండల అధికార ప్రతినిధి చెపురి నాగరాజు,యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి,భీమారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ బక్కురి నరేష్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలా ఘనంగ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రములో ఆదివారం రోజున రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూట ముప్పై మూడవ జయంతి వేడుకలు చాలా ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అందరికి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అంబేద్కర్ అందరి వారు అని అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్న అని చెప్పారు. మండల కేంద్రముతో పాటు మండలంలోని పలు గ్రామాలలలో అంబేద్కర్ జయంతి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు కార్యకర్తలు దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**సూర్య -కోరుట్ల**



పట్టణములోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం విషు పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. విషు పండగ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ,అర్చనలు ఆలయ ప్రధాన అర్చకులు పాలు రామ్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షుడు చీదురాల నారాయణ గురు స్వామి చేత నూతన అధ్యక్షుడిగా అంబటి శ్రీనివాస్, అనుబంధం కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరై వారి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

# ప్రపంచ మేధావి అంబేద్కర్

**- మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

భారత రాజ్యాంగ నిర్మాత, అపార మేధావి డా. బి. ఆర్. అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్యే చింత కుంట విజయరమణా రావు కొనియాడారు. మండలంలోని పెద్దకల్వల గ్రామంలో నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న శ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133 వ జయంతి కార్యక్రమంలో పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరెంగుల రమేష్, కాంగ్రెస్ నాయకులు ఒడ్నాల రమేష్ , శ్రీనివాస్ , మాజీ ఉప సర్పంచ్ ఆర్కుటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపల్లి లో......**

మండలం లోని కొత్తపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబెద్కర్ 133 జయంతి



వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు పేరుక శివ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు మహనీయున్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు కనుకుంట్ల సదానందం ,పెర్క వంశీ,పెర్క వెంకటేష్, కోశాదికారి పెర్క రాజేందర్, జోగు రాజు, ప్రదాన కార్య దర్శి, సదీరాం ప్రవీణ్, పెర్క ప్రశాంత్, పెర్క అభిలాష్, పెర్క శ్రీనాథ్, పెర్క నరేష్, సలహా దారులు, పల్లె సదానందం, పల్లె విజయ్, పెర్క హన్మంతు, పెర్క కనకయ్య, పెర్క ఇజ్రాయిలు, జోగు రాజయ్య, పల్లె అశోక్ యూత్ సభ్యులు, ఇమానియేల్, రాకేష్, కళ్యాణ్, నిఖిల్, అక్షయ్, దేవరాం, శ్రీనివాస్, రవి, లక్ష్మయ్య, అంజయ్య, స్వామి, సది, రాహుల్, ఎలబోతరం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దబొంకూర్ లో ....**

పెద్దబొంకూర్ గ్రామంలో మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీ



నవర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడిన మహనీయుడు, అంటరానితనం, కుల వివక్ష చూపిస్తున్న రోజులలో విద్యా వేత్త గా ఎదిగి, బహుజనుల కోసం ఓటు హక్కు కల్పించి , రిజర్వేషన్ లను రాజ్యాంగం లో పొందుపరచి, స్త్రీ కి పురుషునిలా సమాన హక్కు కలిగించి, ప్రపంచం గర్వించే స్థాయికి ఎదిగి భారత దేశ ఖ్యాతి నలుదిశలా చాటిన మహాత్ముడు శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మామిడి నవీన్ కుమార్,తగరం మల్లయ్య, కల్వల సంపత్, కల్వల లచ్చయ్య, కలవేన రవి ముదిరాజ్, కనుమల్ల నారాయణ, ఉండింటి పోచమల్లు , కల్వల తిరుపతి గౌడ్, కల్వల స్వామి, న్యాత మధునయ్య , పూసాల మొండయ్య , తగరం నర్సయ్య,ఓదెలు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



జిల్లా కేంద్రంలో బస్టాండ్ చౌరస్తా డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి శాసనసభ్యు లు చింతకుంట విజయరమణ రావు గజమా లవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడు తూ యా వత్ భారత దేశంలో ప్రజలందరూ కలిసి ఘనంగా నిర్వహించు కునే ఏకైక పండగ అంబేద్కర్ జయంతి అని అన్నారు. అంబేద్కర్ జయంతో త్సవాలను ప్రతి మండలాలలో ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుం దని అన్నారు. అపర చాణక్యుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి బాబాసాహెబ్ అంబేద్కర్ తను చిన్ననాటి కాలంలో అనుభవించిన కష్టాలు ప్రజలకు భవిష్యత్తులో రాకూడదు అనే ఉద్దేశంతో చక్కగా చదివి భారత రాజ్యాంగ నిర్మాతగా ఎదిగాడని, తాను రాసిన రాజ్యాంగం వల్లే ఇప్పుడు మనం రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘం నాయకులు, అభిమానులు మరియు తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**- అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు**

**సూర్య మంథని**



ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని మంథని పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న కాలంలో భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలక్రమంగా భారత రాజ్యాంగాన్ని మార్చే దిశగా కుట్ర చేస్తుందని అన్నారు. ఈ దేశంలో కులం,మతం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్యన అనైక్యతను సృష్టించి బడుగు బలహీన వర్గాలను దూరం చేసే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. భారత రాజ్యాంగ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడినప్పుడే అంబేద్కర్ గారికి ఇచ్చే సరియైన నివాళి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, నాయకులు కనుకుంట్ల కృష్ణకుమార్, ఆకాష్, రాజేష్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా - మోబిన్,మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్,మహిళా నాయకురాలు దాసరి ఉష, కౌన్సిలర్ లు పూదరి చంద్ర శేఖర్,రెవెల్లి స్వామి, కార్తీక్, నాంసాని సరేష్,వార్త శ్రీధర్,బెక్కం ప్రశాంత్,నాయకులు కాశిపాక వాసు, కుక్క కనక రాజు,దాసరి సతీష్,సలెంద్ర రాములు,తాళ్లపెల్లి మనోజ్ గౌడ్ ,పల్లె మధు,కొయ్యడ అరుణ్, నూనెటి కుమార్, సల్లు,అంజన్న, ధర్మల రవి, నరేష్, నదీమ్ ,అంబేద్కర్ సంఘాల నాయకులు , బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో సాగునీరు విడుదల

**సూర్య సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో గుండారం రిజర్వాయర్ లోకి మరియు ఎల్-31 కు సాగునీరు విడుదల చేయడం జరిగిందని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, గుండారం తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు తెలిపారు. ఆదివారం రంగాపూర్ వద్ద డి-83 ప్రధాన కెనాల్ తో పాటు ఎల్-31 కెనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం మంత్రి శ్రీధర్ బాబు మంథని వచ్చిన సందర్భంగా సాగునీరు విడుదల కోసం గుండారం తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు మరియు వైనాల రాజు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఇరిగేషన్ అధికారులకు ఫోన్ ద్వారా వెంటనే నీరు విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు నీరు విడుదల చేశారు. ప్రస్తుతం సాగునీరు గుండారం రిజర్వాయర్ లోకి చేరుతుంది. దీంతో రైతులు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు

## రాఘవపూర్‌లో వాలీబాల్ టోర్నమెంట్



**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని రాఘవపూర్‌లో యువతకు వాలీబాల్ టోర్నమెం ట్ నిర్వహిం చారు. ఈ టోర్న మెంట్‌ను బసంత్ నగర్ ఎస్సై స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ యువతను సన్మార్గంలో ఆటలు ఆడడం ద్వారా మానసికంగా శారీరకంగా బలంగా తయారవుతారని యువత దుర అలవాట్లకు దూరము అవుతారని అన్నారు. అదేవిధంగా సమ్మర్ హాలిడేస్ లో విద్యార్థులు అందరూ గ్రామాల్లోకి వస్తారు కాబట్టి రోజు సాయంత్రం పూట వాలీబాల్ ఆడడం వల్ల విద్యార్థులు ఆట నేర్చుకుని శారీరకంగా దృఢంగా తయారవుతరని అన్నారు. ఈ గ్రామస్థాయి లెవెల్‌లో నిర్వహించినటువంటి వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమ తులు కూడా ఇవ్వడం జరుగుతుందని, గెలుపొందిన వారికి షీల్డ్ అదే విధంగా విన్నర్స్‌గా నీరజ్ చోప్రా టీం గెలవడం జరిగింది. రన్నర్ గా అభినవ్ బింద్రా టీం గెలవడం జరిగింది. గ్రామ ప్రత్యేక అధికారి రాజ్ కుమార్ ప్రధానోపాధ్యాయులు హనుమంతు పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ వేల్పుల సురేందర్, మహేందర్ పిఇటి మరియు 60 మంది విద్యార్థులు యువత ఈ పోటీలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ 10 వేల ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపీపీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన మెట్టు రాము గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఆదివారము బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రూ 10 పదివేల ఆర్థిక సాయం అందించి ఆసరాగ నిలిచారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వెన సదయ్య. జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపీటీసీ పొట్యాల మొండయ్య, నాయకులు శివరామకృష్ణ ఏనగంటి రవి, శ్రీశైలం గౌడ్ తదితరులు ఉన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం స్మగ్లర్ల మధ్య రగులుతున్న రచ్చ

**సూర్య మంథని రూరల్**



గత కొన్ని సంవత్సరాలుగా మంథని మండల పరిధిలో గుట్టు చప్పుడు కాకుండా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లిన రేషన్ బియ్యం స్మగ్లింగ్ దందాలో తాజాగా వారి మధ్య పోటీ మొదలై ఒకరిపై ఒకరు దాడు లు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని సమాచారం. గత పది రోజుల నుండి రోజుకు రోజుకు (పి డి ఎస్) బియ్యం స్మగ్లర్ ల మధ్య రగులుతున్న రచ్చ బహిర్గతమైందని సమాచారం. ఈ అక్రమ రేషన్ బియ్యం స్మగ్లింగ్ దందాలో కి కొత్తగా కొందరు వ్యక్తులు దందా మొదలుపెట్టడంతో ఈ దందాలో గత కొన్ని సంవత్సరాలుగా గుట్టు చప్పుడు కాకుండా ఈ దందాలో ఆరితేరి ఆర్థికంగా బలపడిన కొందరు వ్యాపారులకు తాజాగా బియ్యం దందా మొదలుపెట్టిన వారి మధ్య రచ్చతగులుతుందని సమాచారం గత వారం మంథని మండల కేంద్రంలో తాజాగా బియ్యం దందా మొదలుపెట్టిన వ్యక్తి యొక్క వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటా ళ్ల రేషన్ బియ్యం పట్టుకోగా తాజాగా ఆదివారం మరో వ్యక్తికి సంబం ధించిన అశోక్ లేలాండ్ వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత. ఈ అక్రమ రేషన్ బియ్యం స్మగ్లర్ల మధ్య పోటీ మొదలై ఒకరిపై ఒకరు నిఘ నేత్రాలను ఏర్పాటు చేసుకొని వారి వారి వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం తమ అనుచరులతో ఒకరిపై మరొకరు దాడులు చేసుకుంటున్నట్లు సమాచారం.. అక్రమ రేషన్ బియ్యం స్మగ్లర్ల వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరుపేదలకు చెందాల్సిన బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న స్మగ్లర్లపై కేసులు నమోదు చేయాలని పేద ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

**- మున్సిపల్ కమిషనర్ వెంకటేష్**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



డా. బి. ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ప్రజలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుస్తూ వారు అన్ని వర్గాల వారి కోసం రచించిన రాజ్యాంగాన్ని గౌరవప్రదంగా పాటిస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికి హక్కులు ఇవ్వడం జరిగిందని బాధ్యతలు అప్పగించడం జరిగిందని వారు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవా లని అన్నారు. మేనేజర్ శివప్రసాద్ ఏఈ సతీష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళితుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్

**- ధర్మపురి లో అంబేద్కర్ సంఘ భవనం, స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేస్తా - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి:**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి ఘనంగ నివాళు లర్పిస్తున్నామని, దళితుల అభ్యున్నతి కోసం అనునిత్యం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఒక ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సంఘ సంస్కర్తగా, దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి, భారత రాజ్యాంగం యొక్క ప్రధాన రూపశిల్పి అని, అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ వారు చూపించిన బాటలో నడవాలని, ధర్మపురి లో అంబేద్కర్ సంఘ భవనం, స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, దళిత సంఘాల సీనియర్ నాయకులు పారిపెల్లి రాజమల్లయ్య, ఎంపీపీ చిట్టిబాబు, జడ్పిటిసి బత్తిని అరుణ, బుగ్గారం జడ్పిటిసి బాదినేని రాజేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల





దినేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాందెని మొగిలి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సుధాకర్, జక్కు రవి, వొజ్జల లక్ష్మణ్, ఆశెట్టి శ్రీనివాస్, సుముక్, పోచయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి విషు పూజ

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలో గల అపరి శబరిమలత పేరుగాంచిన అయ్యప్ప దేవాలయంలో ఆదివారం అయ్యప్ప విషు పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు మునుగో ట సత్యనారాయణ శర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య విషు పూజ ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి పంచామృతం అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మునుగోటి సత్యనారాయణ శర్మ, సాయప్ప ట్రస్ట్ వైస్ చైర్మన్ సి.హెచ్. హిమవంత రావు,పర్యవేక్షకులు భరత్ రెడ్డి,అయ్యప్ప గురు స్వామిలు సింగని రమేష్, ఎలిగేటి రామకృష్ణ,ఎలగందుల రమేష్,కైరం సత్యం,ఇల్లెందుల శ్రీనివాస్,సాంబారు శ్రీనివాస్, వాసం రవికాంత్, జాప లింగారెడ్డి,గుర్రాల సాయి కృష్ణ,కట్ట నర్సయ్య,కటకం శ్రీనివాస్,వెంకటేష్, కొమురయ్య,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టిన దొంగలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సుందిళ్లలోని నరసిం హుల పల్లెలో ట్రాన్స్ఫార్మర్ను దొంగలు పగలగొట్టారు. రైతుల పొలాలకు సాగు నీటిని అందించేం దుకు ఎన్ఎస్ పిఎల్ ఎస్.ఎస్ 46 నెంబర్ గల 25 కేవీఏ డిటిఆర్ ను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఇందులో ఉన్న రాగి కోసం ట్రాన్స్ఫార్ నును పగలగొట్టి దొంగలు రాగి వైరును ఎత్తుకెళ్లారు. రామగిరి విద్యుత్ ఏఈ కొరండ్ల మహేందర్ రెడ్డి గోదావరి ఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## వెంకట్రావుపల్లి సబ్ స్టేషన్ లో విద్యుత్ అంతరాయం

**సూర్య బోయినపల్లి..**

బోయినపల్లి మండలం వెంకట్ రావు పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో మెంటేనన్స్ ఉన్నందున వెంకటరావు పల్లి , మల్లాపూర్, మానువాడ ,నర్సింగాపూర్, కొత్త పేట,కొదురుపాక,వర్ధ వెల్లి ,నీలోజి పల్లి,జగ్గారావు పల్లి గల గ్రామాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. వినియోగ దారులు సహకరించగలరుని విద్యుత్ ఏఈ ప్రశాంత్ కోరారు.

## మహాత్మా నగర్ గ్రామ గౌడ సంఘం ఎన్నిక

**సూర్య తిమ్మాపూర్**

మహాత్మానగర్ గ్రామ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి గౌడ సంఘం ఎన్నిక ఆదివారం సాయంత్రం స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యవర్గాన్ని గౌడ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బుర్ర మల్లయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా పంతంగి చంద్రమౌళి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ రామకృష్ణ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా కొమిరే మల్లయ్య గౌడ్, క్యాషియర్గా పంతంగి వెంకట స్వామి గౌడ్, ప్రచార కార్యదర్శిగా అడ్డగుంట హరీష్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా, పంతంగి రాజు గౌడ్, వడ్లకొండ చంద్రయ్య గౌడ్, వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర రమేష్ గౌడ్, బొంగోని రవి గౌడ్, వడ్లకొండ హరికృష్ణ, అంజయ్య గౌడ్ పంతంగి ఆంజనేయులు గౌడ్,బొంగోని శ్రీనివాస్ గౌడ్, మెరుగు అరవింద్ గౌడ్, బుర్ర చంద్రయ్య గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ లను ఎన్నుకోవడం జరిగింది.

## మాదిగల ద్రోహి రేవంత్ రెడ్డి

**మందకృష్ణ మాదిగ**

**సూర్య సిరిసిల్ల టౌన్**



మాదిగలను అవమానించిన కాంగ్రెస్ పార్టీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భూస్థాపితం చేద్దామని, పార్లమెంటు సీట్లలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని మందకృష్ణ మాదిగ అన్నారు.ఆదివారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ సిరిసిల్ల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశాడని,రేవంత్ రెడ్డి మాలలకు భయపడి తన ముఖ్యమంత్రి సీటును కాపాడుకోవడం కోసం మాలల మాట వింటూ మాదిగలకు అన్యాయం చేస్తున్నాడని అన్నారు. దళితుల్లో 20% ఉన్న మాలలకు రెండు సీట్లు కేటాయించి ఊరు కొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి దళితుల్లో 75% గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో ఐదు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న రేవంత్ రెడ్డి 12 శాతం జనాభా గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకుండా ద్రోహం చేశాడని అన్నారు. మాదిగల మద్దతుతోనే నేను ఈ స్థాయికి ఎదిగనని,నా సొంత కులం నన్ను పట్టించుకోకపోయినా మాదిగలు మాత్రం నా ప్రతి ఎదుగుదలలో వెన్నంట ఉన్నరని అన్నారు. అనేక వేదికల మీద మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలను ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మకద్రోహానికి పాల్పడ్డాడని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీటిని భూస్థాపితం చేశామని కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలమంతా ఏకమవుతామని అన్నారు.ఒక్క సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీని ఒడిద్దాం మాదిగలంతా బిజెపి పార్టీకి ఓటేసి గెలిపించుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి ఇంజం వెంకటస్వామి మాదిగ,బెజ్జంకి అనిల్ మాదిగ, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనాపూర్ లక్ష్మణ్ మాదిగ,సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎలాగందుల బిక్షపతి మాదిగ,సిరిసిల్ల జిల్లా కన్వీనర్ రాష్ట్ర నాయకులు ఆవునూరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కలెక్టర్

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజ్యాంగ నిర్మాత,అన్నగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహిం చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ అనురాగ్ జయ ంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి అనురాగ్ జయంతి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ రమేష్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్ కుమార్,డీపీఓ వీర బుచ్చయ్య,డీవైఎస్ఓ రాందాస్,సిరిసిల్ల తహసీల్దార్ షరీఫ్ మొహినొద్దీన్,మున్సిపల్ కమిషనర్ లావణ్య పాల్గొన్నారు.

## జయంతి చేస్తుండ్లు...విగ్రహాన్ని మరుస్తుండ్లు..

**- అంబేద్కర్ విగ్రహానికి పెచ్చులు ఊడుతున్నవైనం.**

**- పట్టించుకోని అధికారులు, నాయకులు**

**సూర్య మెట్పల్లి**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు వస్తే చాలు అటు అధికారులు ఇటు నాయకులు పోటా పోటీగా ఏర్పాట్లు చేసి జయంతి చేస్తారు..జయంతి రోజు హడావిడి చేయడం తప్ప మిగతా రోజులు ఆయనను కానీ ఆయన విగ్రహాన్ని కానీ పట్టించుకున్న పాపాన పోరు అని పలువురు మేధావులు అంటున్నారు. జయంతి రోజు దండలు వేసి దండాలు పెట్టడం తప్ప అంబేద్కర్ విగ్రహాన్ని కన్నెత్తి కూడా చూడడం లేదని జయంతి చేస్తుండ్లు విగ్రహ రక్షణను మారుస్తున్నారు అని పలువురు అనుకుంటున్నారు..వివరాల్లోకి వెళితే డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ పార్క్ లో 2001వ సంవత్సరం లో అప్పటి కేంద్ర మంత్రి సిహెచ్ విద్యాసాగర్ రావు సహకారంతో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. ఆ విగ్రహానికి ప్రతి సంవత్సరం జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్న అధికారులు, నాయకులు విగ్రహ రక్షణ చర్యలు మాత్రం మరిచిపోయారు. దీంతో విగ్రహం పెచ్చులూడుతూ. అక్కడక్కడ పగుళ్లు బారింది. జయంతి వేడుకలు నిర్వహించే నాయకులకు, అధికారులకు ఆ పగుళ్లు మాత్రం కనబడడం లేదని పలువురు అంబేద్కర్ వాదులు అంటున్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మరమత్తులు నిర్వహించి రంగులు వేయాలని దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు అధికారులను కోరుతున్నారు.

## రైస్ మిల్లులో అగ్నిప్రమాదం

**సూర్య మేడిపల్లి/భీమారం**



మండలంలోని దేశాయిపేట్ గ్రామ శివారులో గల విఘ్నేశ్వర పారా బాయిలర్ రైస్ మిల్లులో ఆదివారం రోజు తెల్లవారు జామున ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని సుమారు 22వేల క్వింటాళ్ల వడ్ల సంచులు,20వేల కాళి గన్ని సంచులు కాలిపోయాయి.ఈ ఘటనలో రైస్ మిల్లు యాజమాన్యానికి 3కోట్ల30లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు పిర్యాదు దారుడు సింగిరెడ్డి జనార్ధన్ రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు మేడిపల్లి ఎస్ ఐ శ్యామ్ రాజ్ కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సివిల్ సప్లై అధికారులు ఉమాపతి,శ్రీనివాస్ యాదవ్ లు రైస్ మిల్లు కు వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**

**సూర్య జగిత్యాల**



రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా హెచ్చరించారు. యా సంగి పంటల కొనుగోలు కేంద్రాల్లో సమస్యల పరిష్కారం కోసం ఆదివారం కలెక్టరేట్ లో కాల్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 420 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కావున రైస్ మిల్లర్లు సరిపడా హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. దాన్యం ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని, ఎలాంటి కోతలు విధించరాదన్నారు. దాన్యం కొనుగోలు విషయంలో సమస్యలు తలెత్తితే టోల్ ఫ్రీ నంబర్ 1800 425 8187 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జింక మల్లన్న జాతర ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ పూజలు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని సిరికొండ జింక మల్లన్న జాతర ఉత్సవాల్లో ఆది వారం ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను ఆలయ కమిటీ నిర్వాహకులు ఆహ్వానించి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో విరజిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.ఇటీవల మృతి చెందిన అలకుంట రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, గోపీడి ధనంజయ రెడ్డి, పులి హారి ప్రసాద్,గాండ్ల స్వామి ,దొమ్మటి అర్జున్ గౌడ్,రేహాన్, ముంజ జలంధర్ గౌడ్ రాజు, బజాజ్ మహేష్, ముబీన్ తదితరులు ఉన్నారు.

# డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి

**సూర్య వేములవాడ టౌన్**

ఈరోజు అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి తిప్పాపూర్ లోని అంబేద్కర్ విగ్రహానికి మరియు శాత్రాజ్ పల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన గౌరవ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాల కొండ అరుణ రాఘవ రెడ్డి గారు,మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు గారు, నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గారు,గౌరవ కౌన్సిలర్లు,అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు



మాధవి రాజు గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ఆర్థికవేత్త సంఘ సంస్కర్త గొప్ప రాజకీయ నేత లిడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారులి అని రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు హక్కులు కల్పించిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం అంటరానితనం కుల నిర్మూలన కోసం అంబేద్కర్ గారు ఎంతగానో కృషి చేశారని సామాజిక అసమానతలపై బలహీన వర్గాల సామాజిక రాజకీయ హక్కుల గురించి విద్య కోసం ఇతర వ్యవస్థల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్ గారు అని రాజ్యాంగం కల్పించిన హక్కు ద్వారానే మనమందరం ఉన్నతంగా స్వేచ్ఛగా జీవిస్తున్నామని అంబేద్కర్ గారు కల్పించిన రిజర్వేషన్ల వల్లే నేను మున్సిపాల్ ఛైర్మెన్గా ఉన్నానని భారతదేశ చరిత్రలో చిరస్మర ణీయంగా నిలిచిన వ్యక్తి అంబేద్కర్ గారు అని వీరికి ఘనంగా నివాళులర్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా మనమందరం నడవాలి అని వారన్నారు.



అనంతరం శాత్రాజ్ పల్లి లో అంబే ద్కర్ సంఘం కమిటీ మరియు గౌరవ కౌన్సిలర్ రెండు మిద్దెల జయ సలీం గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల లో మరియు అన్నదాత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో గౌరవ కౌన్సిలర్లు సిరిగిరి చందు, జోగిని శంకర్,కుమ్మరి శిరీష శ్రీనివాస్, గోలి మహేష్,కొండ పావని నర్సయ్య, మారం కుమార్ గార్లు, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి గారు,అంబేద్కర్ సంఘం నాయ కులు, వివిధ సంఘాల నాయకులు, యూత్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండల కేంద్రం లో సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సిపిఎం పార్టీ కార్మిక విభాగం తరపున పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంటరానితనానికి, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడినాడు. అలాగే అసమానత లేని సమాజాన్ని చూడాలని కలలుగన్న గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, మరియు కార్మికులు లచ్చన్న, ఎడపెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పోపా ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని శివనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ రోజు పద్మశాలి విద్యార్థుల కోసం 45 రోజుల పాలిటెక్నిక్ శిక్షణను, హెూమియోపతి హెల్త్ క్యాంపును ఏర్పాటు చేశారు. సిరిసిల్ల పోప ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ, ఉచిత హెూమియో హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయగా ఈరోజు రెండు కార్యక్రమాలను పోప ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోప జిల్లా అధ్యక్షుడు గాజుల ప్రతాప్, ప్రధాన కార్యదర్శి పున్న%శీ% చందర్ మాట్లడుతూ పాలిటెక్నిక్ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. నిపుణులైన 25 మంది పద్మశాలి టీచర్స్ తో ఈ కార్యక్రమం నిర్వహించడం మన పద్మశాలి సమాజానికి గర్వకారణం అన్నారు. శిక్షణను కొనసాగించేందుకు తగిన సలహాలు, సూచనలు చేసినారు. అనంతరం హంస హెూమియోపతి కాలేజ్ సహకారంతో పోపా,హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో హెల్త్ క్యాంపును నిర్వహించినారు. ఈ హెల్త్ క్యాంపులో 245 మందికి 14 మంది డాక్టర్స్ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినారు. పోపా డాక్టర్స్ డాక్టర్ పత్తిపాక రఘు,డాక్టర్ అరుణ,డాక్టర్ సాయి కుమార్, డాక్టర్ రవళి డాక్టర్ సతీష్,డాక్టర్ శివరామకృష్ణ, హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్,డాక్టర్ సుమంత్,హంస మెడికల్ కాలేజ్ డైరెక్టర్ ఎ.ఉమేష్, పోపా సభ్యులు వాసాల హరి ప్రసాద్,మామిడల భూపతి,జి.భూమేశ్, సామల తిరుపతి,మచ్చ ఆనందం విద్యార్థులు పాల్గొన్నారు.

# చందుర్తిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని మల్యాల లింగంపేట సనుగుల ఎనగల్ గ్రామాలలో ఆదివారం రోజున రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం రోజున అధికారులు నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ దేశంలోనే ఒక గొప్ప మహనీయులు అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ జడ్పిటిసి నాగం కుమార్ సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు సింగల్ విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్ జలగం కిషన్ రావు చందుర్తి ఎంపీటీసీ పులి రేణుక సత్యం జోగాపూర్ ఎంపీటీసీ గణేష్ కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ ప్రతినిధులు అధికారులు అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అందరినీ ఆకట్టుకున్న బ్రహ్మంగారి నాటకం

**సూర్య చందుర్తి**





చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక గచ్చుబావి ఆవరణలో సాధు సజ్జనమండలి ఆధ్వర్యంలో ప్రదర్శించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన చూపర్ లను ఆకట్టుకొనగా ప్రజలు తెల్లవారుజామున వరకు నాటక ప్రదర్శన తిలకించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు నాటక ప్రదర్శనలో భూదేవి ప్రదర్శనతో ప్రారంభమై వీరంభట్లయ్య అచ్చమాంబ కొండయ్య కొమురయ్య బ్రహ్మంగారి గోవిందమ్మ వివాహం ఎరుకల సాయమ్మ పోలేరమ్మ బోనాల ప్రదర్శన సిద్ధప్ప ప్రదర్శన బ్రహ్మంగారి సమాధి ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కళాకారులు డిసిరాజు దేవుడు మల్లేశం షిరిడి మల్లేశం మరి లక్ష్మణ్ మెంగాని శ్రీనివాస్ తిప్పని భూమేష్ పులి సత్యం పులి నారాయణ మార్త మల్లేశం దారం నరసయ్య మ్రరి శంకర్ మరి సతీష్ మరి నిశాంత్ మీసేవ శీను మ్రరి భూమరాజు మ్రరి శివరాజ్యం బుర్ర రాజారాం లింగాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు అన్నదాన కార్యక్రమం

## - పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ టౌన్**



ఈరోజు వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలకు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా చేసిన సేవలు వెలకట్టలేనివన గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ వేములవాడ నియో జకవర్గ ప్రజలందరికీ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు చేసి కల్పించిన హక్కుల వలనే ఈరోజు ఇలా ఉన్నాం అనే విషయాన్ని గుర్తు గుర్తుచేసుకున్నారు, బోధించు సమీకరించు పోరాడు అనే నినాదంతో సామాజిక సమానత్వం కల్పించిన మహనీయుడు అని తెలుపుతూ ప్రపంచ మేధావిగా పేరు ప్రఖ్యాతలు పొందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయవలసిందిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్, ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, నేదురి శ్రీకాంత్, ఆరెల్లి రాజు, మల్లారం హరీష్, అలువాల రాము, లక్కే చందు, జింక ప్రకాష్, నేదురి వంశీ, తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

**~ూర్య వేములవాడ టౌన్**





వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో 133వ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో యువజన నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పులామాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ పెద్ద మనిషి తలరి రాజయ్య అంబేద్కర్ సంఘ నాయకులు తలరి సురేష్ తలరి రవి ఎడపల్లి అనిల్ ఎడపల్లి విష్ణు సింగారపు ప్రశాంత్ ఎడపల్లి రాజు ఎడపల్లి ప్రశాంత్ ఎడపల్లి సాయి కుమార్ ఎడపల్లి గౌతమ్ వంశీ అఖిల్ సింగారపు పర్శరాములు మాల్యాల రాజు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

# తహసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య బోయిన్పల్లి.**



బోయినపల్లి మండలం తాసిల్దార్ కార్యాల యంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. డిప్యూటీ తాసిల్దార్ దివ్య జ్యోతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడు తూ భారత రాజ్యాంగ రూపశిల్పి సామా జిక న్యాయం అందరికీ సమాన హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడిన నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ దివ్య జ్యోతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, అబ్బాస్, సాగర్, నగేష్ సిబ్బంది పాల్గొన్నారు.

### యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

# యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యమే

**-ఐకమత్యమే సంఘానికి బలం - ఘనంగా పటేల్ యూత్ ఫోర్స్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు**

**- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

యువకుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువకులు తలుచుకుంటే ఏదైనా సాధ్యమేనని, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం కరీంనగర్లోని బొమ్మకల్ బైపాస్ లోని ఈ కన్వెన్షన్ హాల్లో మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం కరీంనగర్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన పటేల్ యూత్ ఫోర్స్ ప్రథమ వార్షికోత్సవ గర్జన సభకు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ నేటి యువకులు మంచి విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించా లని ఆకాంక్షి ంచారు. క్రమశిక్షణతో ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని కష్టపడి ముందుకు సాగితే వారి కుటుంబానికి, దేశానికి , సమాజానికి ఉత్తమ పౌరులుగా తయా రవుతారని అన్నారు. యువత దేశభక్తిని పెంపొం దించుకోవా లన్నారు. దేశంలో పేదరికం నిర్మించ డానికి ప్రధాని మోడీ ఎంతో కృషి చేశారని తెలిపారు. దేశంలో మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశిస్తున్నారని అన్నారు. తనను గెలిపిస్తే మోడీని చేసే అవకాశం ఉంటుం దని అన్నారు. దేశంలోని 27 మంది బీసీలకు, 12 మంది ఎస్సీలకు, 8 మంది ఎస్టీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించా రని తెలిపారు. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ కల్పించడం తోపాటు ముస్లిం సంక్షేమానికి పాటుపడ్డారు అన్నారు. ట్రిపుల్ తలాక్ నిషేధిం చడంతో పాటు ,370 ఆర్టికల్ ను రద్దుచేసి జమ్ము కాశ్మీర్ ను ఇండియాలో కలిపేందుకు మోడీ చేసిన సేవలు దేశానికి గర్వకారణం అన్నారు. ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జేఏసీ కన్వీనర్ విట్టల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పటేల్ లే ముఖ్య పాత్ర పోషించా రన్నారు. హార్దిక్ పటేల్, బండి సంజయ లను పూర్తిగా తీసుకుంటే దేశంలో దేన్నైనా అధిగమించవచ్చని పిలుపు నిచ్చారు. సమాజ నిర్మాణం నిర్మాణం కోసం యువత పాటుపడాలని సూచించారు. తెలం గాణలో పటేల్ యూత్ సమర్థవంతంగా పనిచేస్తు ందన్నారు. పటేల్ యూత్ ఫోర్స్ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామన్నారు. తెలం గాణ మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ రాజ్యాధికారం వైపు మున్నూ రు కాపులు పయనించాలని సూచించారు. ఐకమత్యమే సంఘానికి బలమని అన్నారు. పటేల్ గెజిట్ గా తీసుకు రావడంతో పాటు హైదరాబాదు నగరంలో బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయడమే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూ రు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్, కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జ్ పురమల్ల శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకులు బొమ్మ శ్రీరామ చక్రవర్తి, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బండి పద్మ, అడ్వకేట్ జేఏసీ నాయకులు కొమ్ము రవి పటేల్, కూరెల్లి శ్రీధర్ పటేల్, సతీష్ పటేల్ ,రాజేందర్ పటేల్, జర్నలిస్ట్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల శ్రీనివాస్ సూదుల వెంకట రమణ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామినేని మధుసూదన్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి ఆబూసి శ్రీనివాస్ పటేల్, జిల్లా కార్యదర్శి,కొత్త సత్యనారా యణ పటేల్, సుగుణాకర్ పటేల్, చల్ల కృష్ణ పటేల్, యూత్ ఫోర్స్ నాయకులు అఖిల్ పటేల్ ,నిఖిల్ పటేల్, సాయి చరణ్ పటేల్ , అభిషేక్ పటేల్, అనుదీప్ పటేల్ ,మనోహర్ పటేల్ ,ప్రశాంత్ పటేల్ ,మధు పటేల్, శ్రీనివాస్ పటేల్, నిఖిల్ పటేల్ ,ప్రదీప్ పటేల్ ,హరి పటేల్ చరన్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## నెమలి వాహనంపై విహరించిన ఉత్సవ మూర్తులు

**సూర్య వేములవాడ టౌన్**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీరామ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా.6వ రోజు ఆదివారం సాయంత్రం స్వామివార్లు నెమలి వాహనంపై ఊరేగింపు భక్తులకు దర్శనమిచ్చారు. దీంతో స్వామివారి దివ్య రూపాన్ని తిలకించి భక్తులు సేవలో తరించారు. అందరినీ చల్లంగా చూడు స్వామి అంటూ వేడుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో సందడి వాతావరణం నెలకొంది.





## అంబేద్కర్ కు ఘన నివాళి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్లోని కోర్టు చౌరస్తా వద్ద ఉన్న ఆ మహనీయుడి విగ్రహానికి ఆదివారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఆ మహనీయుడు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో కే మహేశ్వర్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నతానియల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, డీఆర్డీఓ శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్ కొత్తపల్లి తహసీల్దార్లు ఎం రమేశ్, నవీన్ కుమార్, రాజేశ్, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగెం లక్ష్మణరావు, వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలో ప్రజలందరూ కలిసి ఘనంగా జరుపుకునే ఏకైక పండుగ అంబేద్కర్ జయంతి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

యావత్ భారత దేశంలో ప్రజలందరూ కలిసి ఘనంగా జరుపుకునే ఏకైక పండుగ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారము కాల్వ శ్రీరాంపూర్ మండ ల కేంద్రంలో అంబేద్కర్ 133వ జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత కాలనీ నుండి ఎమ్మెల్యే విజయ రమణా రావు అంబేద్కర్ సంఘం నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటంతో ఊరేగింపుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా తరలివచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు పలువురు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి సంఘ సంస్కర్త భారతీయులకు దశ దిశ నిర్దేశం చేసిన మహనీయుడు రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాహసిల్దార్ జాహేద్ పాషా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు ఎండి మునీర్, పులి ఇంద్ర కరణ్ రెడ్డి, బంగా రు రమేష్, అల్లం దేవేందర్ ,రాన వేన శ్రీనివాస్ పొట్యాల ముంద య్య, సబ్బని రాజమల్లు, అంబేద్కర్ సంఘం నాయకులు పాల రాజేశం, జూపాక ఉమా మహేశ్వర్, మాదాసి సతీష్ , మేడి అశోక్ గౌడ్, మార కిషోర్, దుర్గం మల్లేష్, అంబాల రాజేందర్, ఆరు మూల్ల వసంత,తాంద్ర రాజేష్, ఆవు నూరి జగన్, ఇనుగాల రాములు, గడ్డం మల్ల య్య, బండారి సంపత్,దంతనపల్లి స్వామి, పాల మహేష్, తాంద్ర సురేష్, గోవర్ధన్ దంతన పల్లి ధర్మయ్య, సాంబ రావు, చందు, కవిత, పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

**- కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**

**సూర్య జగిత్యాల**



రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకం అని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా జగిత్యాల తహసిల్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం అంబేద్కర్ ఆనా డే పోరాటం చేశారని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం అంబెద్కర్ చేసిన పోరాట ఫలితమే నేడు ఫలాలు అనుభవిస్తున్నమని చెప్పారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం గొప్ప వరం అని కొనియా డారు. ఓటు హక్కు అనే ఆయుధాన్ని మనకు అందించి సరైన నాయ కున్ని ఎన్నుకునే అవకాశం కల్పించారన్నారు. జిల్లా అధికార యంత్రాంగం రాజ్యాం గం ద్వారా ప్రజలకు కల్పించిన అవకాశాలను అందిం చడంలో కృషి చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, అదనపు ఎస్పీ వినోద్ కుమార్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే. రాజ్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి కుందారపు లక్ష్మీ నారాయణ, డిపిఓ దేవ రాజు, జిల్లా అధికారులు బోనగిరి నరేష్, బి సి వెల్ఫేర్ అధికారి సాయి బాబా జిల్లా స్థాయి అధికారులు, ఎస్సి వసతి గృహా సంక్షేమ అధికారులు అర్చన, శ్రీలత, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నాలెడ్జి సెంటర్లు ఏర్పాటు

**- అంబేద్కర్ జయంతి సందర్భంగా పూల మాలలతో ఘనంగా నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు**



**సూర్య మంథని 06**

రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తా మని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల్లో వారి ప్రావిణ్యతను పెంచడం కోసం ప్రత్యేకంగా నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఎన్నికల నియమా వళి అనుసరించి ఆలస్యం జరుగుతున్నదని అన్నారు. హైదరాబాద్ నుండి ప్రతి నియోజక వర్గంలో కోచింగ్ సెంటర్లకు వీడి యోలు, ఆడియోల ద్వారా కోచిం గ్ ప్రక్రియను ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నామన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరున విద్యను అందించాలనే ఆలోచన మేరకు ఈ నాలెడ్జ్ సెంటర్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు. కొన్ని పార్టీలు రాజ్యాంగాన్ని వారికి అనుగుణంగా మార్చాలనే ఆలోచన చేస్తున్నాయని, వారు పది సంవత్సరాలపాటు అంబేద్కర్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవస్థను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపిం చారు. రాజ్యాంగ స్ఫూర్తితో, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఈ రాష్ట్రంలో నవస మాజం, సమానత్వంతో పరిపాలనలో పూర్తి స్థాయిలో ముందుకు వెళుతున్నామని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తితోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం

## - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**సూర్య మెట్‌పల్లి**

అట్టడుగువర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు,బడుగు బలహీనవర్గాల ఆశజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ పార్క్ లో ఏర్పాటు చేసిన133 వ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ తో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తితోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందన్నారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆయన రాజ్యాంగం ద్వారా దళితులు నేడు గౌరవంగా ఉన్నతమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. కులమతాల పేరుతో చిచ్చు





పెట్టే వారి మాయలోపడొద్దని, అందరు కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని సూచిం చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి నర్సింగారావు, కృష్ణ రావు, కొమిరెడ్డీ కరమ్ చంద్, జెట్టి లింగం, బిజెపి నాయకులు బొడ్ల రమేష్, బీఎస్పీ నాయకులు, బార్ అసోసియేషన్ అధ్యక్షు డు పుప్పల లింబాద్రి, బత్తుల లక్ష్మణ్, గోరమ ంతుల సురేందర్, వేరు వేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మగ్గిడి వెంకట నరసయ్య, భత్తుల నరేష్, లింగంపల్లి సంజీవ్, బత్తుల భరత్, బిట్లుగు కార్తీక్, కౌన్సిలర్ లు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**బంటుపేట లో....**



డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి 133 వ వేడుకలను పట్టణంలోని బంటుపేట లో ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిట్లుగు కార్తీక్, కారం కిషోర్, గుమ్మడి విక్రమ్, రవి, కంబ నాగరాజు, సురేష్, కారం రాజశేఖర్, రాజేష్, బోలుమల్ల కిరణ్, దొంగేరీ శ్రీనివాస్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

**బార్ అసోసియేషన్ లో...**

పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, న్యాయవాదులు వెంకట నరసయ్య, వెంకటస్వామి, ఓజ్జల శ్రీనివాస్, హాఫీజ్, నరసయ్య, లక్ష్మణ్, జగన్, రాజశేఖర్, సుధాకర్, రమణ, ప్రవీణ్, సత్యం, మోహన్ రెడ్డి, రామ్ రెడ్డి, గంగాధర్, దీక్షిత్, సాయి కృష్ణ, రాములు, రజాక్ తదితరులు పాల్గొన్నారు..

**మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో...**

మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

## - ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు.ఆగ సురేష్, భూరం సంజీవ్

**సూర్య మెట్‌పల్లి**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని. మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టీయూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్ష, కార్యదర్శులు ఆగ సురేష్, భూరం సంజీవ్ లు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ పార్కులో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టీయూడ బ్ల్యూజే ఐజేయు సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణ ఫలితం ద్వారానే దేశంలో బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతు న్నాయి అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ విధానాలను ప్రపంచ దేశాలు ఆచరిస్తూ ఆయనకు ఉన్నత స్థానాన్ని కేటాయిస్తున్నాయని తెలిపారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజీమ్, సంయుక్త కార్యదర్శి జంగం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దళిత బహుజనులకు బలహీన వర్గాల వికాసానికి కృషిచేసిన మహనీయుడు అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించారని, ఈరోజు అనేకమంది నాయకులు దేశానికి సారథ్యం వహిస్తున్నారంటే అది ఆయన మనకు కల్పించిన రిజర్వేషన్ వల్లనే అని, అంబేద్కర్ ఆశయాలను పూర్తి స్థాయిలో సాధించాలంటే బహుజన రాజ్యాధికారం వల్లనే సిద్ధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, సంయుక్త రాష్ట ఆర్గనైజింగ్ సెక్రెటరీ అలిశెట్టి ఈశ్వరయ్య, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బిసి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో ఆర్డినేటర్ హృషికేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తక్కల్లపల్లి, బొమ్మెన, దూలురు, గంభీర్ పూర్, తాండ్రియాల, తుర్తి, అంబారీ పేట, కలిగోట, పొతారం, ఇప్పపల్లి, పోసాని పేట, చింతకుంట, భూషణ్ రావు పేట, ఊటుపల్లి, పెగ్గర్ల, కథలాపూర్, సిరికొండ గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు దళిత, యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు దళిత, బడుగు బలహీనవర్గాలకు నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 14 దేశంలో పండగ లాంటిదని, ప్రతి ఒక్కరు ఆయనను స్మరించుకుంటారని అన్నారు.ఆయన దళితులకే కాకుండా ఇతర కులాల బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన చూపిన బాటలో నడిచి బడుగు బలహీనవర్గాలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తక్కల్లపల్లి అంబేద్కర్ మాల సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు,బడుగు బలహీనవర్గాలకు నాయకులు తదితరులు ఉన్నారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా వీడ్కోలు వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్.**



కోరుట్ల పట్టణంలోని లిటిల్ జీనియస్ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు పార్టీ స్థానిక కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్ లో శనివారం ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోరుట్ల ఎంఈఓ గంగుల నరేషం హాజరై పిల్లలందరూ క్రమశిక్షణతో చదివి పట్టుదలతో లక్ష్యాన్నిఅందుకోవాలన్నారు. కన్న తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఐఐటీ చదివిన వారికి ఉపాధి అవకాశాలు ఎక్కువ ఉన్నాయని అలాంటి ఐఐటీ విద్యను చక్కగా అందిస్తూ లిటిల్ జీనియస్ హై స్కూల్ ఉన్నత స్థానంలో ఉందని కొనియాడారు. పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ మాట్లాడుతూ మన శక్తికి మించి కష్టపడాలని అప్పుడే ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించగలమన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డిగ్రీ కాలేజ్ కామర్స్ లెక్చరర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విలువలతో ఉత్తమంగా ఎదగాలని పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఎన్సిసి,ఐఐటి, ఒలంపియాడ్స్ వంటి నవకల్పనలతో ఎప్పుడు తనను తాను మార్చుకుంటూ కొత్తదనంతో లిటిల్ జీనియస్ హైస్కూల్ ప్రాముఖ్యత కలిగి అందరి మన్ననల్లందుకుంటూ ఉత్తమ పాఠశాలగా నిలిచిందని, పదవ తరగతి విద్యార్థులు ఉన్నత విలువలతో కూడిన విద్యను పొంది భవిష్యత్తులో ఉత్తమ ఉద్యోగాలు పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. మదర్స్ కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ సునీత, పి టీ ఏ సెక్రటరీ యూసుఫ్ అలీ, ఇఫ్తాకర్, మాస్ట్రో కాలేజ్ కరస్పాండెంట్ ఆకుల రాజేష్, లిటిల్ జీనియస్ హై స్కూల్ డైరెక్టర్స్ శ్రీమతి వినోద, చీఫ్ అడ్వైజర్ కటకం శంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ లావణ్య,కె జ్యోతి, ప్రిన్సిపాల్ రాధకృష్ణ, రాజు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అంబెడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల**



అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అంబెద్కర్ చిత్రపటానికి జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో అడుగులు వేస్తుందని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి మాట్లాడుతూ అంబెద్కర్ అసాయసాధనకోస%శీ% పాటుపడుదమని అన్నారు. కార్యక్రమంలో మజి మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం,తాటిపర్తి విజయలక్ష్మి,బండ శంకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిప్పరి అనిత మ్యాన మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**



ఆదివారం బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డా" బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాల వేసి మహనీయునికి నివాళులు అర్పించడం జరిగింది.బీజేపీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్,బీజేపీ రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశ ప్రజలకు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించి, స్వేచ్ఛ, సమానత్వాలతోనే మన భారతీయులందరి నిజమైన అభివృద్ధి త్వరగా సాధ్యం అవుతుంది అని,అది బీజేపీ తోనే సాధ్యం అని అన్నారు. అలాగే భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ దశాబ్దాలుగా పెండింగులో ఎస్సీ వర్గీరణ అమలు చేస్తాం అన్న మాటను గుర్తుచేశారు.బీజేపీ మేనిఫెస్టోను అంబేద్కర్ జయంతి సందర్భంగా విడదల చేయటం సంతోషాన్ని కలిగించింది అని అన్నారు. బీజేపీ మ్యానిఫెస్టోలో అన్ని సామాజిక వర్గాలకు మేలు చకూరుతుందని అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యల నవీన్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు సుధవేణి మహేష్, కౌన్సిలర్ పెండెం గణేష్, తిరుమల వాసు, కస్తూరి లక్ష్మి నారాయణ, జక్కుల జగదీశ్వర్, దళిత మోర్చ అధ్యక్షులు బెక్కాం అశోక్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కలల సాయిచంద్, తులసీ కృష్ణ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**సూర్య ఎండపల్లి**

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అయన స్ఫూర్తి తో సమాజంలో అసమానతలు రూపు మాపాలని పలువురు నాయకులు పేర్కొన్నారు.ఆదివారం ఎండ పల్లి మండల వ్యాప్తంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎండపల్లి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో జయంతి వేడుకల కార్యక్రమం లో ఎంపీపీ కనుమల లక్ష్మి, ముల్కల గంగారం, గంధం లక్ష్మీనారాయణ చొప్పదండి బుచి లింగ య్య, ఎండపల్లి మాల సంఘం జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు అధ్యక్షులు గౌరీ ప్రభాకర్, ఉపాధ్యక్షులు దేవి నరసయ్య, ఆల్కా లచ్చయ్య శ్రీనివాస్ మల్లయ్య దేవి చుక్క రాజయ్య, దేవి భీమయ్య, కనుకయ్య ప్రవీణ్ విక్కీ చందు రవీందర్ రవి నరేష్ ప్రశాంత్ నాగేందర్ వెంకటేష్ స్వామి



సురేష్ చిరంజీవి పాల్గొన్నారు. పాత గూడూర్ గ్రామంలో జయంతి వేడుకల్లో పాల్గొన్న టి ఎ వై ఎస్ ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు దూడ భూమయ్య ప్రధాన కార్యదర్శి బోయిన మధు ఎండపల్లి మండల అధ్యక్షులు చొప్పదండి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కొంగల చక్రం, శ్రీనివాస్, తిరుపతి కుమార్, మధు ప్రశాంత్, స్వామి పాల్గొన్నారు. గుడిసెల పేట గ్రామ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గజ్జల పవన్, గజ్జల రాజేష్ కందికట్ల రాజేశం, రాకేష్, రాజు నరసయ్య, వెంకటేష్ పాల్గొన్నారు. మారేడుపల్లి గ్రామంలో జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు, వాళ్ల రామ్ రెడ్డి, గంధం లక్ష్మీనారాయణ, చీమల కనకయ్య పాల్గొన్నారు. ఉండడ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు టి ఎ వై ఎస్ మండల అధ్యక్షుడు చొప్పదండి లక్ష్మణ్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుక శ్రీకాంత్, సుధా గోని శ్రీనివాస్, తుడుచర్ల వినోద్ గంధం తిరుపతి, చిలుక రాకేష్, చొప్పదండి రాజయ్య, చొప్పదండి శ్రీనివాస్, చిలుక మల్లేష్, చిలుక ప్రవీణ్, చొప్పదండి మల్లేష్ శంకరయ్య పాల్గొన్నారు. అంబర్పేట గ్రామంలో జయంతి వేడుకల్లో పాల్గొన్న జాడి రాజేశం తదితరులు పాల్గొన్నారు. సూరారం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దూడ భూమయ్య, బోయిన మధు, కొంగల రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి కొమురయ్య మల్లయ్య నందయ్య వెంకటేష్, పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం అందరికి ఆదర్శం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రపంచం మెచ్చే దిగ్గజ నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి AIFB కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిం ది. ఈ సందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ సాంఘిక సంస్కర్త , భారత రాజ్యాంగ రూపశిల్పి, సామాజిక న్యాయం, అందరికీ సమాన హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడారు.ప్రజలు, ముక్యంగా యువకులు అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాన హక్కుల కోసం పోరాడాలి. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రశాంత్ కుమార్, అల్ ఇండియా యూత్ లీగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. బద్రినేత పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించండి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమానమైన అవకాశాలు, హక్కులు కల్పిస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రమాదంలో నెట్టడానికి ప్రయత్నిస్తుందని ఈ తరుణంలో భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో బద్దం ఎల్లారెడ్డి భవన్ లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు, కటికరెడ్డి బచ్చన్న యాదవ్, భ్రమండ్లపల్లి యుగేందర్, బూడిద సదశివ నాయకులు చెంచల మురళి, హేమంత్, నల్లగొండ శ్రీనివాస్ కనుకం నరేష్, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆల్ అంబే ద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహనీయులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం మండల అధ్యక్షులు పారునంది జలపతి మాట్లాడుతూ సమాజంలో అంటరాని తనాన్ని వ్యతిరేకిస్తూ,దళితులు, బహుజనులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహనీయుదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల సీనియర్ నాయకులు బోయిని కొమురయ్య, కనుకం రాములు,మాతంగి లక్ష్మణ్,మేడి అంజయ్య,మీసాల అంజయ్య, ఎల్కపెల్లి సంపత్, కన్నం నర్సయ్య, అలువాల శంకర్,బొర్రా రావన్న, కవ్వంపల్లి పద్మ,కన్నం లక్ష్మణ్, మల్లేష్, గూడ కమలాకర్,కోయాడ మురళి, రాచమల్ల ప్రసాద్,బొయిని తిరుపతి, బోయిని సంపత్, అలువాల సంపత్, తాటిపెల్లి సంపత్, అసంపెల్లి అశోక్,గాజా సాగర్,కళ్లెం బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నగర బిఆర్ఎస్పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలో కోర్టు చౌరస్తా లోని డా.బాబా సాహెబ్ అంబే ద్కర్ 132వ జయ ంతి వేడుకలు నగర టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్ల స్వరూప రాణి హరీశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది.. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని ఆయన స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలని భావి తరాలకు అందించటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు.ఈ కార్యక్రమం లో నగర బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ కూల్దీప్, వోద్నల రాజు 42వ డివిజన్ బీఆరస్ పార్టీ యువ నాయకుడు మేచినేని పవన్ రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ రాజ్యాంగం అనుగుణంగానే రాష్ట్ర ఏర్పాటు

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



అంబేద్కర్ రాజ్యాంగం అనుగుణంగానే రాష్ట్ర ఏర్పాటు జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 11వ వార్డు గాంధీనగర్ లో ఆదివా రం రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కెసిఆర్ నిరంతరం కృషి చేశారన్నారు. 74 లక్షల మంది రైతులకు రైతు బందు, భీమా కల్పించడం జరిగిందని తెలిపారు. దళిత బాల బాలికల కోసం, మైనార్టీ లకోసం, పేదల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారని వివరించారు. ఉమ్మడి రాష్ట్రం లో ఎస్సీ స్టడి సర్కిల్ ఉమ్మడి జిల్లా కి ఒకటి ఉంటే, రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రతి జిల్లాకు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రపంచ లోనే ఎత్తైన అంబేద్కర్ విగ్రహం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ దే అన్నారు. రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందని, పార్లమెంట్ కి కూడా అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలే శంకర్,సంఘం అధ్యక్షులు మహేష్,మేక పవన్, ఉప్పరిరెడ్డి, నక్క గంగాధర్, రాజేష్, శ్రీనివాస్, ప్రవీణ్ రావు, అరుణ్ రావు, క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికల్లో రాజేందర్ ప్యానెల్ ఘన విజయం

**-అధ్యక్షులుగా కజాంపురం రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా పోలు సతీష్**

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం పట్టణంలోని ఆ అసోసియేషన్ చెందిన కార్యాలయంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో కజాంపురం రాజేందర్ ప్యానెల్, లక్కం బిక్షపతి ప్యానెల్ కు మధ్య జరిగిన హెూరాహెూరీ పోరులో ఏట్టకేలకు రాజేందర్ ప్యానెల్ ఘన విజయం సాధించింది. మొత్తం 224 ఓట్లు పోలు కాగా అధ్యక్ష పదవికి పోటీ చేసిన రాజేందర్ కు 140 ఓట్లు బిక్షపతికి 83 ఓట్లు, కార్యదర్శి కి పోటీ చేసిన పోలు సతీష్ కు 152 ఓట్లు, కృష్ణ ప్రసాద్ కు 71 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా కోశాధికారి పదవికి పోటీ చేసిన పిట్టల శ్రీనివాస్ 164 ఓట్లు, పడమటింటి శ్రీనివాస్ కు 58 ఓట్లు పోలైనట్లు ఎన్నికల నిర్వాకులు రాజేష్ శర్మ, కరుణాకర్ రెడ్డి, విద్యాసాగర్ రావు, కోటగిరి శ్రీనివాసరావు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్,గడ్డం నరసయ్య మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని,బడుగు బలహీనవర్గాల కోసం అనునిత్యం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు.భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన, అంటరా నితనం, కుల నిర్మూలన కోసం అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని అన్నారు. సామాజిక అసమానతలపై బలహీన వర్గాల సంక్షేమం కోసం, రాజకీయ హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మ్యాన ప్రసాద్,సూర్య దేవరాజు,యెల్ల లక్ష్మీనారాయణ,కత్తెర దేవదాస్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ ను సన్మానించిన డా. పేట భాస్కర్

**సూర్య -కోరుట్ల**



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఘనంగా సన్మానించారు. ఆదివారం సాయంత్రం కోరుట్ల కింగ్ గార్డెన్ లో జరిగిన మాదిగ సమ్మేళనం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ మాదిగలతో పాటు మహాజనుల హక్కుల కోసం నిరంతరం ఉద్యమిస్తున్న మహానేత మంద కృష్ణ గారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ నాయకులు ఎస్ రాజయ్య, శంభోజి మధు, శనిగారపు రాజేష్, చిట్యాల లచ్చయ్య, మోర్తాడ్ రాజ శేఖర్, జాగర్ల ,రాజయ్య, చిట్యాల ప్రభాకర్, ఇట్యాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని రామకృష్ణాపూర్, పోతి రెడ్డి పల్లి తదితర గ్రామాల్లో ఆదివారం ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత స్వర్గీయ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దళిత నేతలు మాట్లాడుతూ దళిత జనోద్ధరణకు చేసిన కృషిని కొనియాడారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ ఫలాలను పొందిన ప్రతి ఒక్కరు కూడా ఆయన ఆశయాలకు అనుకూలంగా పనిచేయాలని తెలిపారు. దేశంలో ఉన్న కులాలకు, మతాలకు, ప్రాంతాలకు లింగ భేద లేకుండా నిరుపేదలను ఆదుకొని మానవత్వంగా ఉండాలని కోరారు. రిజర్వేషన్ ఫలాలను పొంది ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, ఉద్యోగ రంగాలలో ఫలాలను పొందుతున్న వారందరూ తమ జాతులకు పే బ్యాక్ చేయాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు మారముల్ల కొమురయ్య, మాదాసు సునీల్, రాజు, రమేష్, సమ్మయ్య, మహేందర్, ప్రశాంత్, రాజయ్య, వివిధ గ్రామాల దళిత నేతలు పాల్గొన్నారు.

## బి.ఆర్.అంబేద్కర్ కు ఘనంగా నివాలులు అర్పించిన బీసీ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



133వ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని భాగ్యనగర్ లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరాలు లేని భారతీయ సమాజం కోసం పరితపించి, భారత రాజ్యాంగ రూపకల్పన చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి, భారతరత్న డా. బి. ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు.బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా , విద్యా, సామాజికంగా అభివృద్ధి చెందాలని వారికి రిజర్వేషన్లు ఏర్పాటు చేసిన గొప్ప దార్శనికుడు అని తెలిపారు.ప్రజలు విద్యా ద్వారా ప్రయోజకులై దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరుకున్న వ్యక్తి అని అన్నారు. తన ఆశయాలను నేటి యువతరం ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ అసాధారణమైన వ్యక్తే కాదు ఒక శక్తి

**- ఆ మహెూన్నత మూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడు - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**సూర్య-గోదావరిఖని:**



డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ అసాధారణ వ్యక్తి అని అనడం కంటే ఒక శక్తిగా చెప్పుకోవచ్చునని, భారత దేశపు న్యాయవేత్త.. ఆర్థికవేత్త.. సంఘ సంస్కర్త.. రాజకీయవేత్త.. అన్నింటికి మించి భారత రాజ్యాంగ రూపకర్త అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గుర్తు చేశారు. దాదాపు 64 సబ్జెక్టులలో మాస్టర్స్ డిగ్రీలు సాధించడమే కాకుండా ఇంగ్లిష్, ఫ్రెంచ్, జర్మన్, మరాఠీ, పర్షియన్, గుజరాతీ, హిందీ, పాళీ, సంస్కృతం లాంటి తొమ్మిది భాషల్లో అనర్గళంగా మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో విద్యభ్యాసం చేసిన ఆ మహనీయుడు అత్యంత ప్రతిభావంతుడని, ఆయన జయంతి వేడుకలను భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని వివిధ దేశాలు కూడా జరుపుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఈ మేరకు ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే పూలదండ వేసి నివాళి ఘటించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ అంబేద్కర్ తన పాఠశాల విద్య కొనసాగుతున్న సమయంలోనే కుటుంబం బాంబేకు తరలివెళ్లడంతో అంబేద్కర్ మిగతా పాఠశాల విద్య అంతటిని బాంబేలోనే పూర్తి చేసినట్లు చెప్పారు. కానీ పాఠశాల విద్య కొనసాగినన్ని రోజులు తీవ్ర కుల వివక్షను ఎదుర్కొన్న ఆయన అంటరాని తనంతో విసిగిపోయారు. ఆ తర్వాత వివిధ దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించినప్పటికీ చిన్న వయసులో మనసుకు తగిలిన గాయాలు ఆయనను జీవితాంతం అంటరానితనాన్ని, సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు పోరాడేలా చేసినట్లు వివరించారు. ఈ పోరాటంలో ఆయన చాలా వరకు విజయం సాధించారని, చిన్న వయస్సులో అవమానాలు భరించినా పెరిగి పెద్దవాడయ్యాక తన ప్రతిభను చాటుకుని సమాజంలో ఒక మహెూన్నత మూర్తిగా నిలిచిన ఆయన భారత దేశంలోని ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు లండన్ మ్యూజియంలో కార్ల్‌మార్క్స్ విగ్రహంతోపాటు ఏర్పాటు చేసిన ఏకైక భారతీయుడి విగ్రహం అంబేద్కర్‌దే కావడం గమనార్హం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల సంక్షేమం కోసం కృత నిశ్చయంతో పని చేస్తోందని, దళిత వర్గాల అభ్యున్నతి కోసం గోదావరిఖని ప్రాంతంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమి రావడంలో తన పాత్ర ఉందని రాజ్ ఠాకూర్ గుర్తు చేశారు. సంవత్సర కాలంలో అంబేద్కర్ భవన నిర్మాణం పూర్తి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జాతీయ కార్యదర్శికొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, కార్పొరేటర్లు కలువల శిరీష సంజీవ్, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ఎండి.ముస్తఫా, కొలిపాక సుజాత, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ,మాలెం మధు, బొమ్మక రాజేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కంది చంద్రయ్య, దామోదర్ రెడ్డి, చల్ల రవీందర్, చిటికెల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**సూర్య చిగురు మామిడి**



మండలంలోని సుందరగిరి గ్రామంలో ప్రపంచ మేధావి, దార్శనికుడు, భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆదివారం రోజు సుందరగిరిలో ఇంగ్లీష్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి,టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు కృష్ణమాచారి, వంతడుపుల దిలీప్ కుమార్, సుందరగిరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వంతెడుపుల కనకయ్య, ఉపాధ్యక్షుడు జేరుపోతుల సదానందం, కార్య వర్గ సభ్యులు ఎనగందుల తిరుపతి, మంతెన మహేందర్, ఎనగందుల అనిల్ కుమార్, వంతడుపుల తిరుపతి, వంతడుపుల హరీష్ పాల్గొన్నారు.

## పోతారంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**సూర్య మల్యాల**

మల్యాల మండలంలోని పోతారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా ఆదివారంఅంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో జడ్పిటిసి రామ్మోహన్ రావు పోతారం సింగల్ విండో చైర్మన్ సాగర్ రావు ఎంపిటిసి కొల్లూరి గంగాధర్ అంబేద్కర్ సంఘ సభ్యులు లింగంపేల్లి లక్ష్మీనారాయణ నక్క గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలి సంఘ అభివృద్ధికి కృషి చేయాలి

**- మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు**

**సూర్య,రాయికల్**



పద్మశాలి కుల సంఘం అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు.రాయికల్ పట్టణంలోని మార్కండేయ దేవాలయ పంక్షన్ హాల్ లో ఆదివారం నూతన పద్మశాలి పట్టణ యువజన సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పద్మశాలి అద్యక్షులు రుద్ర శ్రీనివాస్ హజరైనారు. అద్యక్షులుగా సామల్ల సతీష్, ప్రధానకార్యదర్శి గా ఆడేపు రాజీవ్, ఉపాధ్యక్షులుగా ఎలిగేటి సత్యనారాయణ, సింగని సతీష్, సంయుక్త కార్యదర్శులుగా అనుమల్ల చంద్రతేజ, గంట్యాల ప్రవీణ్ లచే ఎన్నికల అధికారి తాటిపాముల రాజకిషోర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, ప్రధానకార్యదర్శి మామిడాల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ, కోశాధికారి నర్సయ్య, గుట్ట సత్యనారాయణ, ఆడేపు నర్సయ్య, బోగ రాము, బీమనాతి నరేష్, సామల్ల గోపాల్, బింగి వెంకటేష్, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**-కోనరావుపేటలో ర్యాలీ తీస్తున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో దళిత సంఘ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.కోనరావుపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.రాజ్యాంగం మనకు హక్కుల దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛ గా తిరుగ గలుగుతున్నామని ఈ రాజ్యాంగం లేకపోతే మన బతుకులు మారేవి కాదని ఎంపిపి చంద్రయ్య గౌడ్ అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన మార్గంలో నడవాలని ఎస్ఐ ఆంజనేయులు సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రామాజీపేట లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- స్వచ్ఛంద రక్త ధాన శిబిరం,క్రీడా పోటీల నిర్వహణ**

**సూర్య,రాయికల్**



భారతరత్న డా,,బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువసేన యూత్ రామాజీపేట వారి ఆధ్వర్యంలో భారతి బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సోషల్ మీడియా వర్కర్ మోహమ్మద్ ముస్తాక్ అహమ్మద్(మున్ను) మాట్లాడుతూ తల్లి జన్మణిస్తే, ఒకరికి రక్తదానం పునర్జన్మ నిస్తుందని,యువత రక్తదానం చేయడం వలన సకాలం లో ఎంతోమంది ప్రాణాలు కాపడుటకు కృషిచేయచ్చు అని అన్నారు. అనంతరం వివిధ సంఘాల యువజన నాయకులు సాయి, నరేష్, రాజశేఖర్,సంజీవ్, సుదర్శన్, భరత్,రాజు, నరేందర్, గంగాధర్, రణధీర్, నరేష్, దీపక్, అరవింద్,మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు, రమాపతి రావు, నర్సయ్య, కోల రాజు రక్తదానం చేశారు.గ్రామ ప్రజలు యువతను అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు భరత్ రాజ్,ఉపాధ్యక్షులు సుధాకర్, ప్రోగ్రాం ఆర్గనైజింగ్ బెక్కం మనోజ్,కండ్లపల్లి సాయికుమార్,రాజశేఖర్,రవీందర్,సుదర్శన్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**సూర్య జగిత్యాల**



ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ని తహసీల్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు డా.అంబేద్కర్ అని అన్నారు. అంటరానితనం కోసం పేద బడుగు బలహీన వర్గాల అలాగే అగ్రవర్ణాల పేదల సంక్షేమం కోసం రాజ్యాంగం రాశారన్నారు అంబేద్కర్ జీవితాన్ని,ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కాయితి శ్రీనివాస్ దళిత సంఘాల నాయకులు దేవయ్య,లు, కౌన్సిలర్ దుర్గయ్య, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక సహాయం

**సూర్య బోయినపల్లి**



బోయిని పల్లి మండల కేంద్రం లోని చిన్ననాటి స్నేహితుడు బోయిని రాజేశం కు కిడ్నీలు చెడిపోవడంతో అనారోగ్యం తో ఇటీవల ఇబ్బంది ఎదుర్కొనడంతో వారి చిన్ననాటి స్నేహితులు తమ వంతుగా ఆర్థిక సహాయం 15000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వారి చిన్ననాటి స్నేహితులు మాట్లాడుతూ ఎవరైనా మండల ప్రజలు, గ్రామస్తులు తమ వంతుగా తమ స్నేహితునికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొటుకు శ్రీనివాస్ ,పులి శ్రీనివాస్, పులి ప్రభాకర్ , బొటుకు తిరుపతి ,జంగం మునీందర్ , బొట్టుకు రాజేశం, జూపల్లి శ్రీనివాస్, జంగం సందీప్ ,జూపల్లి రాములు, మహేష్, బొటుకు శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ (ఎన్ ఎస్ వి) స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య మల్యాల**



విద్యార్థులకు బాల్య దశనుండే పలు విషయాల పట్ల అవగాహన కల్పించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేతడాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు ఆదివారంమల్యాల ఎక్స్ రోడ్ లో గలఆల్ఫోర్స్ ఎన్ ఎస్ వి టెక్నో స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరేందర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రాథమిక విద్యా చాలా విలువైనది భవిష్యత్తుకు పునాది వేస్తుందని తెలుపుతూ చిన్నతనంలో గ్రహించే ప్రతి విషయం కూడా జ్ఞప్తికి చాలా ఉంటుందని దానిని పెంపొందించాలని కృషి చేయాలని అన్నారువిద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు ను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ నే గెలిపించుకోవాలి

**- దళిత సంఘాల నాయకుల పిలుపు**

**సూర్య మంథని**

మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ దళిత నాయకులు బూడిద రాజయ్య, అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మంథని లక్ష్మణ్ ,మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పెద్దపెల్లి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న కొప్పుల ఈశ్వర్ నే ఎంపీగా గెలిపించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చినప్పటి నుండి పెద్దపెల్లి పార్లమెంట్ గా ఏర్పడ్డ నాటి నుంచి ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులే పరిపాలించడం జరుగుతుందని గతంలో గడ్డం వెంకట్ స్వామి , తర్వాత వివేక్ పరిపాలించారన్నారు. పెద్దపెల్లి ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించి ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రులుగా పనిచేసిన సమయంలో కూడా ఇక్కడి దళితులకు, బహుజనులకు ఎలాంటి ఉపయోగకరమైన ఫ్యాక్టరీలు గాని, పరిశ్రమలు గాని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను ఈ కుటుంబం పట్టించు కోలేదని, గడిచిన 30 సంవత్సరాలలో ఎన్నడూ



ఏమిచేయలేదని ,ఇప్పుడు వచ్చిన గడ్డం వంశీకృష్ణ కు ఈ ప్రాంతం పట్ల ఎలాంటి అవగాహన లేదని ఇప్పుడు వచ్చి దళితులను ఏం ఉద్ధరిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కొప్పుల ఈశ్వర్ తెలంగాణ సాధించిన అనంతరం ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రిగా పదవి కాలంలో ఉన్నప్పుడు ఎస్సీ సంక్షేమ శాఖలో అనేక గురుకులాలను నిర్మాణం చేసి ఎంతోమంది పేద విద్యార్థులకు ఉన్నతమైన చదువులను అందించడం జరిగిందని, అలాంటి వ్యక్తికి ఖచ్చితంగా ఓట్లు వేసి గెలిపించాలని, గడ్డం వంశీకృష్ణకు కుటుంబానికి తగిన బుద్ధి చెప్పాలని తెలియజేశారు. పెద్దపెల్లి పార్లమెంటు పరిధిలోని మారుమూల అటవీ ప్రాంతమైన మంథని నియోజక వర్గంలో అనగారిన వర్గాల కోసం, చదువుకొని రోడ్లు వెంబడి తిరుగుతున్న వారి కోసం ఎలాంటి ఫ్యాక్టరీ లు కూడా ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని, బాబా సాహెబ్, అంబేద్కర్ ఏదైతే రిజర్వేషన్ పొందుపరిచరో, అణగారిన వర్గాల కోసం , గడ్డం వెంకటస్వామి వివేక్ కుటుంబం మాత్రమే వినియోగించుకొని ఈ దేశంలోని వ్యవస్థను ,సంపదను సమకూర్చుకున్నారని చెప్పక తప్పదని, వంశీకృష్ణకు రాజకీయ ఓనమాలు కూడా తెలియవని అన్నారు. కొప్పుల ఈశ్వర్ సింగరేణి కార్మికునిగా పనిచేసి అంచలంచలుగా ఎదుగుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఎమ్మెల్యే గా గెలిచి, మంత్రి గా ఈ ప్రాంత ప్రజలకు చాలా సేవ చేశారని, తను కూడా మాల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ అన్ని వర్గాలను కలుపుకొని వెళ్లే వ్యక్తి అని ఆయనకు అందరి సాధకబాదకాలు తెలుసన్నారు. ఈ ప్రాంత మేధావులు విద్యావంతులు ఉద్యోగులు నిరుద్యో గులు అందరూ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా కొప్పు ఈశ్వర్ ను గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఆకపాక సంపత్, సీనియర్ దళిత నాయకులు వేల్పుల గట్టయ్య, ముత్యాల లింగయ్య, గువ్వల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**- పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య మల్యాల**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ సంఘనాయకులు బ్యాక్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగాఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ సామాజిక న్యాయం అందరికీ సమానం హక్కుల కోసం పోరాడారని అన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కొండపలకల రామ్మోహన్ రావు పోతారంసింగల్ విండో చైర్మన్ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వెల్మ లక్ష్మారెడ్డి మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి మాజీ ఎంపీపీ ఎడిపెల్లి అశోక్ ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మ్యాకలక్ష్మణ్ లక్ష్మణ్ చారి శనిగారపు తిరుపతి నాయకులు నలువాల సంజీవ్ ముత్యాల నర్సింహారెడ్డి మారంపల్లి గంగాధర్ కటకం వినయ్ కట్కూరి తిరుపతి బెజ్జంకిచిన్న దుర్గయ్య ఆగంతపు వంశందర్ నక్క అనిల్ తాళ్ల హరినాథ్ మర్రి లక్ష్మణ్ దూడం రామాంజనేయులు దొనకొండ రమేష్ ముప్పారపు రవీందర్ వివిధ పార్టీల నాయకులుతదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం

**సూర్య సైదాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1981-82వ పదో తరగతికి చెందిన దాదాపు 50 మంది పూర్వ విద్యార్థు లు ఒకే వేదికపై ఆదివారం కలిశారు.చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.కేక్ కట్ చేసిన అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో గురువులు కాయిత చిన్న రాజిరెడ్డి,కొత్త మల్లారెడ్డి,దామోదర్,శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు కొత్త తిరుపతిరెడ్డి,కాయిత భాస్కర్ రెడ్డి, కొల్ల రాజిరెడ్డి,అశోక్, పోచయ్య, గుర్రాల లింగారెడ్డి, కొత్త సత్యనారాయణ రెడ్డి, వేణుగోపాల్, లక్ష్మీ వనజ పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకొని గీతకార్మికుడు మృతి

**సూర్య కోనరావుపేట**



ఆర్థిక ఇబ్బందులతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఓ గీత కార్మికుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన ముష్కం లక్ష్మీరాజం గౌడ్ (60) గ్రామంలో కులవృత్తితోపాటు కూలీ పని చేసుకుంటూ కుటుంబంతో కలిసి జీవిస్తున్నాడు. లక్ష్మీరాజం గత కొన్నేళ్లుగా అస్తమాతో జబ్బుతో బాధపడుతుండగా ,రెండేళ్ల క్రితం 4 లక్షల ఖర్చు పెట్టి సర్జరీ చేయించుకున్నాడు.అయినా వ్యాధి నయం కాకపోగా మధనపడుతున్నాడు. ఈ క్రమంలో ఇటీవల ఇంట్లో చిన్న చిన్న గొడవలు జరిగాయి.దీంతో మానసిక వేదనకు గురై లక్ష్మీరాజం ఆదివారం ఉదయం 10:30 గంటలకు ఇంట్లో నుండి వెళ్లి గ్రామ శివారులోని మర్రిచెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడు.విషయాన్ని గ్రామానికి చెందిన బైరగోని వెంకటేశం చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. మృతునికి భార్య రామవ్వ, కుమారుడు మహేష్, కూతురు జమున ఉన్నారు.ఇట్టి విషయాన్ని పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు.మృతుని భార్య రామవ్వ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# నిరసన దీక్షలో మండల నాయకులు..

**సూర్య చిగురుమామిడి..**



10 సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో మొన్నటివరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వాల హామీల అమలులో వైఫల్యాలకు నిరసనగా బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయంలో చేపట్టిన దీక్షలో చిగురుమామిడి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత బిజెపి ఎంపీ బండి సంజయ్ 5 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి మాత్రం శూన్యం అని మండల నాయకులు విమర్శించారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు నియోజకవర్గంలో ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీ తో గెలిపించుకుంటమని వారు ధీమా వ్యక్తంచేశారు. మద్దతు తెలిపిన వారిలో పిసిసి అధికార ప్రతినిధి వైద్యుల అంజన్ కుమార్,చిగురుమామిడి మండల కాంగ్రెస్ నాయకులు కాటం సంపత్ రెడ్డి,పింగళి సంపత్ రెడ్డి,పోటు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒకే వేదికపై రాజకీయ ప్రత్యర్థులు

**- వరుసగా రెండు సార్లు నేరుగా పోటి పడ్డా నేతలు**

**- కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపిచ్చుకున్న నేతలు**

**- అందరిని ఆశ్చర్యపరిచిన సంఘటన**

**సూర్య కొడిమ్యాల**



వారిద్దరు రాజకీయ ప్రత్యర్థులు ఒకే వేదికపై ఇద్దరు నాయకుల కలయిక మాట ముచ్చట ఒకరికొకరు కేక్ తినిపిచ్చుకున్న సంఘటన స్తానిక నాయకులను, కార్యకర్తలను ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసింది. వివరాల్లోకి వెళ్తే కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలో ఆదివారం రోజు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూట ముప్పై మూడవ జయంతి ఉత్సవాలను చాలా ఘనంగ ఏర్పాట్లు చేసి నిర్వహించారు. దీంట్లో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా చొప్పదండి ప్రస్తుత శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ లు ఇరువురు నాయకులు హాజరయ్యారు. ప్రస్తుత శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కేక్ కట్ చేయగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మొదటగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కేక్ తినిపించారు.దీంతో ఒకరికొకరు కేక్ తినిపించుకొని అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. దీంతో అక్కడే ఉన్నా ఇద్దరు నాయకుల అనుచరులు కార్యకర్తలు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు.మేము కేవలం రాజకీయ ప్రత్యర్థుల మాత్రమే శత్రువులం కాదు అని కాసేపు నవ్వుతూ మాట్లాడుకున్నారు. వీరిద్దరు ఇప్పటి వరకు చొప్పదండి నియోజకవర్గం లో ఎమ్మెల్యే పదవి కోసం వరుసగా రెండు సార్లు రాజకీయ ప్రత్యర్థులుగా పోటీ పడ్డారు.2018 సంవత్సరం లో జరిగిన శాసనసభ ఎన్నికలలో మేడిపల్లి సత్యం పై సుంకె రవిశంకర్ విజయం సాధించారు.2023 సంవత్సరం లో జరిగిన శాసనసభ ఎన్నికలలో సుంకె రవిశంకర్‌పై మేడిపల్లి సత్యం పోటి చేసి గెలుపొందారు.కేవలం ఎన్నికల సందర్భం లోనే రాజకీయాలు ఉండాలి అని మిగత సందర్భాలలో కలిసి మెలిసి ఉండాలి కేవలం రాజకీయ ప్రత్యర్థుల లాగానే ఉండాలి అంతే తప్ప శత్రువుల లాగా ఉండకూడదు అని ఒకరినొకరు యోగ క్షేమాల గురించి కాసేపు ముచ్చటించారు. దీంతో కార్యక్రమం ముగిసిన తర్వాత కూడా దీనిపై చాలా రకాలుగా చర్చ జరుగుతోంది.చొప్పదండి నియోజకవర్గం తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో ఈ సంఘటన వైరల్ గా మారింది.

# పోచమ్మ తల్లి...సింగరేణి కనికరించేలా చూడు

**-క్వారీ పక్కనే ఉత్సవాలు**

**సూర్య సెంటినరీ కాలనీ**



పోచమ్మ తల్లి...సింగరేణి కనికరించేలా చూడు అమ్మ అని లద్నాపూర్ గ్రామస్తులు వేడుకున్నారు. రామగిరి మండలం సింగరేణి ప్రభావిత గ్రామమైన లద్నాపూర్ గ్రామంలో ఘనంగా మదన పోచమ్మ తల్లి ఉత్సవాలు నిర్వహించారు. రామగిరి మండలం సింగరేణి ప్రభావిత గ్రామమైన లద్నాపూర్ గ్రామంలో ఘనంగా మదన పోచమ్మ తల్లి ఉత్సవాలను నిర్వహించి, పోచమ్మ తల్లి కి బోనాలతో ఊరేగింపు నిర్వహించి ఆలయంలో బోనాలు సమర్పించిన గ్రామస్తులు తమకు రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డ్ అన్ని ఆధారాలు కలిగిన న్యాయమైన 283 మందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రావాలని భూములు ఇండ్లు సర్వం ఇచ్చిన గ్రామస్తులకు సింగరేణి వాళ్లు న్యాయం చేయాలని ఆ తల్లిని వేడుకున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామస్తులందరూ అక్కడే ఉండి ఉత్సవాలలో పాల్గొనగా పక్కనే క్వారీ ఉండడంవల్ల బ్లాస్టింగ్లు నిలిపివేసిన సింగరేణి అధికారులతో గ్రామస్తులు మాట్లాడుతూ తమకు అన్ని ఆధారాలు కలిగి ఉన్నామని, తమకు న్యాయమైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చిన తర్వాతనే ఆలయం ప్రాంతంలో సింగరేణి ఉత్పత్తికి సహకరిస్తామని చెప్పిన గ్రామస్తులు ఈ ఉత్సవాలు 10 రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. ఈ ఉత్సవాలలో అధిక సంఖ్యలో గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొనాలని గ్రామ పెద్దలు పేర్కొన్నారు

# రాజ్యాధికారమే అంబేద్కర్ అంతిమ లక్ష్యం

## - కిసాన్ నగర్ దళిత ముఖ్య కార్యకర్తల సమావేశంలో కంసాల శ్రీనివాస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కిసాన్ నగర్ లోని దళిత నాయకులు ఎంతో శ్రమించి కిసాన్ నగర్ మూడో డివిజన్లో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పడం జరిగినది... విగ్రహ ప్రతిష్టాపకుల ఆధ్వర్యంలో జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి రాష్ట్ర టి ఏ వై యస్ ప్లానింగ్ కమిటీ కమిటీ చైర్మన్, స్థానిక కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగినది %ఎ%ముందుగా కిసాన్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహ వద్ద జరుగుతున్న జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల అలంకరణ చేసిన అనంతరం డివిజన్లోని కుల పెద్దలు, యువకులతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ



సమావేశంలో కంసాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో లిభారత రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నదని ఆ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత మన మీదనే ఉన్నదని మన భావజాలం తో కలిసి వచ్చే ప్రజాస్వామ్య వాదులను బహుజనులను కలుపుకొని ముందుకు వెళ్లాలని తెలిపినారు. తొలగించకుండా అడ్డుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్టాపన కమిటీ వడ్లూరి లక్ష్మణ్, మేక లక్ష్మణ్ ,అశోక్, రామంచ లక్ష్మణ్ , వినయ్ రిటైర్డ్ పోలీస్,దళిత నాయకులు, బీఎస్పీ నాయకులు గాలి అనిల్ కుమార్,బిఆర్ఎస్ నాయకులు,ధర్పల్లి క్రాంతి ,సంపతి అశోక్, కళ్లపల్లి నవీన్ ,ఆసంపల్లి బాలు,కొమ్ముల కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు జీడి రమేష్ ,రోళ్ళ సతీష్ , బిజెపి నాయకులు పసుల విజయ్,ఇప్పనపల్లి మహేష్ ,కందుకూరు వెంకటేష్ , చందు ,భీమ్ యాత్ర నాయకులు ఆసంపెల్లి వినయ్ , గస్కంటి దీపక్, దళిత నాయకులు గొర్రె రాజయ్య , బెజ్జంకి లక్ష్మణ్ ,దీకొండ నాగరాజు , బొడ్డు రాజయ్య , వడ్లూరి పోచయ్య, కనుకయ్య రిటైర్డ్ ఉద్యోగి, ఎల్లయ్య , బాలరాజు రిటైర్డ్ ఆర్టీసీ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆసంపల్లి భూమయ్య , గుండేటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కోడూరు పరశురాం గౌడ్ ఎన్నిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం వ్యవస్థాపక అధ్యక్షులు వీరగోని పెంటయ్య గౌడ్ అధ్యక్షతన కరీంనగర్‌లోని హోటల్ తారకలో జరిగినది. ఇట్టి కార్యక్రమంలో సంఘ కార్యక్రమాలు భవిష్యత్ కార్యాచరణ పై చర్చ చేయడమైనది. గత 12 సంవత్సరాలుగా సర్వాయి పాపన్న గుట్టలను గ్రైనేట్ వ్యాపారుల నుండి కాపాడడం జరిగిందని సర్వాయి పాపన్న చరిత్రను ప్రజలకు తెలిసే విధంగా ప్రభుత్వం పాఠ్య పుస్తకాల లో చేర్చాలని వ్యవస్థాపక అధ్యక్షులు పెంటయ్య ప్రభుత్వాన్నికోరారు. ఇందులో నూతన కమిటీని ఎన్నుకోనైనది నూతన రాష్ట్రఅధ్యక్షులుగా కోడూరి పరుశరామ్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పెంటయ్య తెలిపారు. ఈ సందర్భంగా



నూతనంగా ఎన్నికైన కోడూరు పరుశురాం గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గీత కార్మికులకు చెందాల్సిన సంక్షేమ పథకాలు అందించుటకు తన వంతు సాయ శక్తుల కృషి చేస్తానని, ప్రమాదాలు జరిగినప్పుడు రావలసిన ఎక్స్గ్రేషియా త్వరగా వచ్చేందుకు నా వంతు కృషి చేస్తారని, ఆస్పత్రి ఖర్చులను 50 వేలు దహన సంస్కార ఖర్చులకు లక్ష రూపాయలు చెల్లించుటకు ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వీరగోని పెంటయ్య , సింగం సత్తయ్యగౌడ్, కలర్ సత్తన్న గౌడ్, సంపునూరి మల్లేశంగౌడ్, కర్బూజా తిరుపతిగౌడ్, గోపగాని సారయ్యగౌడ్, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, గుడాల రాజేష్ గౌడ్, కొత్తూరు లింగయ్య గౌడ్, కట్ట నర్సాగౌడ్, కోల లక్ష్మణ్ గౌడ్, మేడగొని బుచ్చయ్య గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, సందరగిరి శ్రీనివాస్ గౌడ్, చెట్ల చంద్రశేఖర్ గౌడ్, పల్లె కొమురయ్య గౌడ్, నాయిని శ్రీనివాస్ గౌడ్, గుమ్మడి రాజేశం గౌడ్, నాగుల రాజేశం గౌడ్, బాలసాని వెంకటేష్ గౌడ్, బత్తిని ఎల్లా గౌడ్ సిలివేరి శ్రీనివాస్ గౌడ్, వస్తాద్ కృష్ణ ప్రసాద్ గౌడ్, నాగుల మహేష్ గౌడ్ సుమారు 50 మంది ముఖ్య నాయకులు హాజరైనారు.

# అణగారిన వర్గాల అస్తిత్వ మేల్కొలుపు అంబేద్కర్

## - యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక రేకుర్తి కూడలిలోని ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందు స్వాతంత్ర అనంతరం న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయ నాయకుడిగా, సంఘసంస్కర్తగా, భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రిగా విభిన్న బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తూ దేశ ప్రజల స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం కోసం, అంటరానితనం నిర్మూలన కోసం, నిమ్న జాతి వర్గ ప్రజల అభివృద్ధి కోసం, మహిళా సమానత్వ సాధన కోసం, కార్మికుల హక్కుల కోసం నిరంతరం తపించిన వ్యక్తిగా ప్రపంచ మేధావిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రలో నిలిచారన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 326 ను పొందుపర్చి పేద- ధనిక,స్త్రీలు-పురుషులు అన్న తేడా లేకుండా ఓటు హక్కును ఏకకాలంలో అందరికీ కల్పించి ఆరాధ్యుడయ్యాడన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్, ప్రధాన కార్యదర్శి కె ఎఫ్ జావేద్, కోశాధికారి రాజమౌళి, యుటిఎఫ్ మైనారిటీ విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తిరుపతి, జిల్లా కార్యదర్శి రత్నాకర్ పాల్గొన్నారు.





# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

## అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు : జేరిపోతుల విరేశ్

**సూర్య - మానకొండూర్ :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మానకొండూరు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మానకొండూర్, అన్నారం, చెంజర్ల, ఊటూర్, వెల్ది, పచ్చునూర్,రంగపేట,లింగపూర్ గ్రామాలలో ఆయా సంఘాల అధ్యక్షులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, వెల్ది గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జేరిపోతుల వీరేష్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేరిపోతుల వీరేష్ మాట్లాడుతూ డా. అంబేద్కర్ ప్రధానంగా సమానత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం, దళితుల హక్కుల కోసం పోరాడారన్నారు. ఇంగ్లండ్ నుంచి అంబేద్కర్ తిరిగి వచ్చిన తరువాత,అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఒక సంఘాన్ని ప్రారంభించారని తెలిపారు. యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంపత్, నాయకులు రుద్రవరం సాయికుమార్, రుద్రవరం ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు ధర్పల్లి రమేష్, జనరల్ సెక్రెటరీ అసంపల్లి వెంకటేష్, సంఘం సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపికి అవినీతి గురించి మాట్లాడే హక్కు లేదు

## పార్లమెంట్ ఎన్నికల సన్నాక జిల్లా సదస్సు

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల డివిజన్ లోని సి ప్రభాకర్ భవన్లో ఆదివారం రోజున సిపిఐ ,సిపిఐమ్ ,సిపిఐంల్ , భారత్ బచావో పార్టీల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు వెన్న సురేష్, తిరుపతినాయక్,చింత భూమేశ్వర్ అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర నాయకులు అబ్బాస్ బాబు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జె యూ చలపతిరావు,సిపిఐ జిల్లా నాయకులు సుతారి రాములు, ఎండి ముక్కురం, సిపిఎం నేత లెల్లల బాలకృష్ణ పాల్గొ న్నారు. భారతదేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను ఓడించాలని అన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రజావ్యతిరేకంగా మార్చుటకు బిజెపి కుట్రలు పండుతుందని రెచ్చగొట్టే ప్రయత్నం చేసి ప్రజలకు శాంతి లేకుండా చేస్తుందని అన్నారు. రైతు కార్మిక ప్రజా వ్యతిరేక చట్టాలు తీసుకు వస్తున్న బిజెపి అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికలలో ఓడించాలని నాయకులు పిలుపునిచ్చారు. కావున బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఇండియా కూటమిలోని అభ్యర్థులను గెలిపించాలని సదస్సులో ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శివ సాయి రెడ్డి, సమీర్ సిపిఐ నాయకులు ఎం రాధా మునుగోరి హనుమంతు, ఎండి ఉస్మాన్ కిరణ్ దేవదాస్, వంశీకృష్ణ, అందెరామయ్య, కుంచం రమేష్, సామల గంగాధర్, రామిల్ల రాంబాబు, ఎద్దండి భూమయ్య, దయానంద్, రైతులు విద్యార్థులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సమూన్నత విజ్ఞాన మూర్తి... సామాజిక సమానత్వ స్ఫూర్తి... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## - నివాళులు అర్పించిన మాజీ సర్పంచ్ దుర్గం విజయ - పర్శ రాములు

**సూర్య వేములవాడ టౌన్**



భారత రాజ్యాంగం రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన మహాను భావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రముఖ రాజకీయ నాయకుడు, తత్వవేత్త, రచయిత, ఆర్థికవేత్త, న్యాయా నిపుణుడు, బహుభాషవేత్త, తత్వశాస్త్ర పండితుడు, సంఘ సంస్కర్త, భారతదేశంలో అంటరానితనం, సామాజిక అసమానత నిర్మూలనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అని అంటరానితనం నిర్మూ లన లేకుండా దేశ ప్రగతి సాధ్యపడదని ఆయన విశ్వసించారు. అంబేద్కర్ తన జీవితమంతా భారతీయ సమాజంలో ప్రబలంగా ఉన్న కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటంలో గడిపాడు. భారతీయ సమాజంలో సమానత్వం తీసుకురావడానికి ఆయన చాలా కృషి చేశారు. దళితులు వెనుకబడిన వారి హక్కుల కోసం జీవితాంతం పోరాడాడు. శ్రామిక వర్గం, మహిళ హక్కులకు ఆయన ఎప్పుడూ మద్దతు పలికారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కనపల్లి నరేష్ . శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయలను కొనసాగిద్దాం

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారత రాజ్యాంగ నిర్మాత, ఆర్థికవేత్త, సంఘ సంస్కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి,జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవనంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి,సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు హక్కులను కల్పించిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలని ,రాజకీయవేత్త,ఆర్థికవేత్త న్యాయవాది, సంఘసంస్కర్త అని కొనియాడారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత దేశానికి మొదటి న్యాయ శాఖ మంత్రి గాను,భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించాడని అన్నారు. తన జీవితాంతం భారతదేశం లోని వెనుకబడిన తరగతుల ప్రజల కోసం పనిచేశాడని, దళిత నాయకుడుగా ఉంటూ వారికి సమాన హక్కుల కోసం నిరంతరం పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్,గెంటల శ్రీనివాస్, గుల్లపెల్లి పూర్ణచందర్,మ్యాన రవి, గజాబింకర్ రాజన్న పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో నేటి యువతరం ముందుకు సాగాలి

**సూర్య, హుజురాబాద్**

నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, భారత సమాజానికి రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతుడు భారతరత్న డా. బిఆర్ అంబేద్కర్ చూపిన స్ఫూర్తితో నేటి యువ తరం ముందుకు సాగాలని పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు. ఆదివారం హుజురాబాద్ బస్టాండ్ సమీపంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హుజు రాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**అంబేద్కర్ చలువ తోనే తెలంగాణ ఏర్పాటు....**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చలువ వల్లనే ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ సాధించామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొట్లాడి తెలంగాణ తెచ్చారని, ఆయన మీద ఉన్న గౌరవం, అభిమానంతోనే దేశంలో ఎక్కడా లేని విధంగా అంబేద్కర్ కోసం కేసీఆర్ హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, సచివాలయం కు కూడా అంబేద్కర్ పేరును పెట్టి ఆయనకు నిజమైన నివాళి అర్పించింది కూడా కేసీఆరే అన్నారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పేరుణ హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని దళిత కుటుంబాలతో పాటు రాష్ట్రంలో లక్ష 30 కుటుంబాలకు దళిత బంధు అందించి వారి జీవితాల్లో వెలుగు నింపారన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో దళితులు మరింత ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

**అందరి ఆశాజ్యోతి అంబేద్కర్...**

దేశంలోని బడుగు, బలహీన వర్గాలతో పాటు అందరి ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ అని హుజు రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానం కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని ఆయన అన్నారు. సమాజ సమాజ స్థాపన కోసం అంబే ద్కర్ చేసిన కృషిని ప్రతి ఒక్కరు గుర్తించుకో వాలని అన్నారు. ఆయన సిద్ధాంతాలను పాటిం చాలని, ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతోత్సవం హుజురాబాద్ లో జయంతి కమిటీ చైర్మన్ మహమ్మద్ ఖాలిక్ హుస్సేన్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి అన్ని రాజ కీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయ కులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, మహిళ లు ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో అంబేద్కర్ అణగారిన వర్గాల హక్కుల కోసం, మహిళల కోసం, కార్మికుల కోసం, సమసమాజ నిర్మాణం కోసం అవసరమైన మహోన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన దార్శనికుడిని ఆయన కృషిని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించినప్పుడు నిజమైన జయంతోత్సవమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు కేసిరెడ్డి లావణ్య, మారపల్లి సుశీల, రమాదేవి, ముక్క రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కొలిపాక శ్రీనివాస్, కాజీపేట శ్రీనివాస్, సొల్లు బాబు, పుష్పలత, జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి, గుడిపాటి సరిత, ఇమ్మడి దయాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, కార్యదర్శి మట్టేల తిరుపతి, ముక్కెర రాజు, గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, పూలే జయంతి కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి కమిటీ చైర్మన్ రొంటాల సుమన్, అంబేడ్కర్ జయంతి కమిటీ ప్రధాన కార ్యదర్శి ఇల్లందుల సమ్మ య్య, మాజీ అధ్య క్షులు కొండ్ర నరేష్, బొరగాల సారయ్య, ఎర్ర శ్రీధర్, ఎర్ర రమేష్, తునికి సమ్మయ్య, తునికి వసం త్, డాక్టర్ తడిక మళ్ళ శేఖర్, కొలిపాక సమ్మ య్య, మంద బిక్షపతి, రావుల రాజేష్, జమదగ్ని, బత్తుల రాజలింగం, పాక సతీష్, నల్ల సుమన్, బొరగాల సారయ్య, ప్రభాకర్, ఆకినపల్లి శిరీష, సిరిపాటి వేణు, బొడ్డు ఐలయ్య, మోరే సతీష్, దాట్ల ప్రభాకర్, ఆకునూరి అచ్యుత్, ఆడేపు సురేందర్, కలకోటి కిషన్ రావు, ఇమ్మడి సంపత్, అంబాల రవీందర్, ఎర్ర రాజు, శనిగరం భాస్కర్, రామ్ రాజేశ్వర్, నవీన్, అందాసి నారాయణ, కండె తిరుపతి, రఘు చారి, మంద రాజు, పిట్టల శ్రీనివాస్, కుడికాల అశోక్ బాబు, వేల్పుల ప్రభాకర్, మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకటరాజు, సదానందం, అజయ్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఎమ్మార్పీ, విద్యుత్ కార్యాలయంలో, ఎస్సీ ఉప కులాల సంఘం, విశ్వకర్మ సంఘం, ఆధ్వర్యంలో జయంతి వేడుకలు, అహల్య నగర్ లో అన్నదానం నిర్వహించగా, ఇప్పల నర్సింగాపూర్ నుండి డీఎస్పీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య - సుల్తానాబాద్**

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతినీ పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పంచశీల జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ అట్టడుగు వర్గం నుండి ప్రపంచ మేధావిగా పేరుపొందిన బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ తన మేధాశక్తితో అన్ని వర్గాలకు అనుకూలంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని, అంటరానితనం నిర్మూలన కోసం పోరాటం చేసిన గొప్ప మహనీయుడు, అట్టడుగు అణగారిన వర్గాల అభ్యున్నతి అభివృద్ధి కోసం రిజర్వేషన్లు కూడా సాధించిపెట్టిన ఘనత బిఆర్ అంబేద్కర్ అని, ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దన్నాయక్ దామోదర్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, ఉట్ల వర ప్రదీప్, చింతల సునీత రాజు, దున్నపోతుల రాజయ్య, అమిరిశెట్టి రాజలింగం, న్యాతరి శ్యాంసుందర్, అమిరిశెట్టి తిరుపతి, కల్వల శ్రీనివాస్, న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్, సంకనపల్లి లక్ష్మణ్, చిలుక రాజేశం, మంథని రమేష్, ఆర్నకొండ నరసయ్య, రుద్రారపు నరసయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల శ్రీరాములు, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్, మేనేజర్ అలీముద్దీన్, మున్సిపల్ సిబ్బంది విజయ్, శ్రావణ్, రాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.



## డా:బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలి

**-జీఎం నరేంద్ర సుధాకర రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను సింగరేణి సంస్థ ఆర్.జీ-3 %ు% ఏ.పి.ఏ ఏరియాల ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడాప్రాంగణంలోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ఆర్.జీ-3, ఏ.పి.ఏ. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ముఖ్య అతిథిగా హాజరై పతాకావిష్కరణ గావించి జయంతి వేడుకలను ప్రారంబి ంచారు. ముందుగా క్రీడా ప్రాంగణంలో గల బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహా నికి వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సి.ఇ.ఆర్ క్లబ్ నందు నిర్వహించిన సభా కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ మన దేశం భిన్న సంస్కృతులు భాషలు ప్రాంతాలు ఆహారపు అలవాట్లు కలిగిన జనాభా గల దేశం. సమాన హక్కులతో అందరికీ అభివృద్ధి సాధ్యంకాదనీ అణగారిన వారికి ప్రత్యేక హక్కులు అవకాశాలు ఉన్నప్పుడే బడుగు, బలహీనవర్గాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రత్యేక అవకాశాల ందుకుని అభివృద్ధి చెందిన వారు తాము పొందిన ఫలాలను ఇతరులకు కూడా అందేలా కృషి చేయాలన్నారు. డా:బి.ఆర్. అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరి వాడని అన్నారు. ఈ జయంతి పురస్కరించుకుని స్థానికంగా ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. వేడుకల్లో భాగంగా ప్రముఖ కళాకారులు గీతాలు ఆలపించారు. ఈ వేడుకల్లో ఏరియా ఇంజినీర్లు పాల పర్తి. ఎలీషా,సీతారామం, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి. రెడ్డి, ఐ ఎన్ టి యు ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకట రమణ, ఎస్.సి. లైజన్ అధికారి గడ్డం శ్రావణ్ కుమార్, ఎస్.టి.లైజన్ అధికారి ఎల్.వినాయక్, ప్రాజెక్ట్ అధికారులు నాలజలా. రాధాక్రిష్ణ, కుర్మా.రాజేందర్,పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఎస్.సి, ఎస్.టి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు దూప్ సింగ్, బత్తుల శంకర్, బి.కిషన్, బాలంకూస్ లతో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని సమాజానికి తెలియకుండా చేసింది కాంగ్రెస్...బీజేపీలే

**-రాజ్యాంగాన్ని అనుసరించే తెలంగాణ సాధించుకున్న చరిత్ర మనదే -జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశంలో రాష్ట్రంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రాజ్యంగం అంటే సమాజానికి తెలియకుండా చేశారని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్బంగా మంథని, సెంటినరీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీ యుల మానోత్సవాల సందర్బంగా అంబేద్కర్ జయంతిని కొంత మంది సంతోషంతో జరుపు కుంటే మరికొందరు బాధతో జరుపుకుం టున్నా రని ఆయన అన్నారు. అనేక ఏండ్లు పాలించిన బీజేపీ, కాంగ్రెస్‌లు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అనేక విధాలుగా అవమానించారని, ఇబ్బందులకు గురి చేశారని ఆయన వివరించారు. అంబేద్కర్ అంటే ఒక్క వర్గానికి చెందిన వారని చిత్రీకరించి విడదీసి పరిపాలన చేశారని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యంగం అనుసరించే తెలంగాణ సాధించుకున్న చరిత్ర మనదని, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహనీయుల జయంతి వర్ధంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగిందని, ఈనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మహనీయుల జయంతి వర్ధంతిలు ఎలా జరుపకుంటారోనని ప్రజలు చర్చించుకుంటు న్నారని అన్నారు. ఆనాడు మంథని ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ ఆంక్షల నడుమ జరిగిందని, అప్పటి ఎంపీ సుగుణకుమారి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ప్రారంబోత్సవానికి ఆమెను అడ్డుకున్నారని, 144సెక్షన్ నడుమ ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహనీయుల విగ్రహాలు కనుబడుతాయా లేక ఇంకా ఎవరి విగ్రహాలను ఆవిష్కరిస్తారనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. పదేండ్ల పాటు మహనీయుల విగ్రహాలు, చరిత్రను చర్చించుకున్న ఈ నియోజకవర్గంలో ఒక నీచమైన చరిత్రను చెప్పే ప్రయత్నాలు చేస్తారని, అంబేద్కర్ వారసులు, మహనీయుల వారసులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్, మండల పార్టీ అధ్యక్షుడు శంకేశి రవీందర్, జడ్ పీటీసీ మ్యదరబోయిన శారద కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పుదరి సత్యనారాయణ గౌడ్ ,వైస్ ఎంపీపీ శ్రీదేవి భాస్కర్,ఎంపీటీసీ రాజ సంపత్ ,కామ శ్రీనివాస్ ,నాయకులు తగరం శంకర్ లాల్, పెగడ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అల్లం పద్మ, బుర్ర శంకర్,గాజుల ప్రసాద్ ,బడి కల శ్రీనివాస్, అసం తిరుపతి,పుల్లెల కిరణ్ ,దేవ శ్రీనివాస్, కన్నూరి శ్రీశైలం, కొలిపాక సత్తన్న,జాపతి శేఖర్, గద్దల శంకర్ ,మల్యాల మోహన్, బత్తిని ప్రశాంత్, దామెర శ్రీనివాస్,కొండవెన ప్రభాకర్, అమ్ముల కృష్ణ, ఇజ్జగిరి సాకేత్,శ్రావణ్,సమ్మన్న తదితరులు పాల్గొ న్నారు. రామగిరి మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, తీగల శ్రీధర్, దొంతుల సురేష్, మెరుగు శ్రీకాంత్, కందుల మహేష్, అరుణ్, బీజేవైఎం రాకేష్ పాల్గొన్నారు. సెంటినరి కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, మాజీ జడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్, ఎంపిటిసి కొప్పుల గణపతి, మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదెలు, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, రామగిరి మండల కన్వీనర్ పెరలా మహేశ్వరావు,రామిండ్ల మనోహర్, రైతు సమన్వయ సమితి అద్యక్షులు ఉడత శంకర్, రామగిరి మండలం యూత్ ఉపాధ్యక్షులు గోడిశేల సంతోష్, ఎన్ ఎస్ యు ఐ రామగిరి మండల అద్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్,మండలం మహిళా అధ్యక్షురాలు పబ్బతి రాధ మండలం మహిళా ఉపాధ్యక్షురాలు జాగారి, రజిత, లద్నాపూర్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు అడ్డూరి ప్రవీణ్, ఆది వారం పేట గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నూరి శ్రీకాంత్, నాయకులు బండారి శివ, రామగిరి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్రీధర్, వీణ తదితరులు పాల్గొన్నారు.